స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


## మాలో ఎలాంటి విభేదాల్లేవు

- అందరం కలసి అధికారం కోసం కృషి చేస్తున్నాం
- బండి సంజయ్, ఈటెల మధ్య సయోధ్యకు యత్నం
- ఎంపి లక్ష్మణ్ నివాసంలో ఇద్దరు నేతలతో అభయ్ పాటిల్ చర్చలు
- తెలంగాణలో అధికారం బిజెపిదేనన్న ఎంపి లక్ష్మణ్

2


| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 60 | ఆదివారం, 19 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 60 | SUNDAY, JULY 19, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |






# తొలిఏడాదిలోనే 70 వేల ఉద్యోగాలిచ్చాం

- 16ఏళ్లలో నిరుద్యోగులు, ఉద్యోగ నియామకాల గురించి ఒక్కరోజైనా ఆలోచించారా?
- తాము అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించాం
- వేల ఎకరాల్లో ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని కులుకుతున్న నేతలు
- నేనున్నంత వరకు బీఆర్ఎస్ అధికారంలోకి రావడం కల్ల
- దొరల గడీల ముందు మోకరిల్లని కవి అందెశ్రీ
- అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్
- అందెశ్రీ స్మృతివనం శంకుస్థాపనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, జులై 18 (వార్త వేదిక సూర్య):**

మేకతోలు కప్పుకున్న తోడేలు ఇవాళ బయటికొచ్చిందని, మాజీ సీఎం కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే, ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని చెబుతున్నారని కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగ నియామకాల గురించి ఒక్కరోజైనా బీఆర్ఎస్ పాలకులు ఆలోచించారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిరుద్యోగులను ఎప్పుడైనా మనుషులుగా చూశారా అని నిలదీశారు. 16 ఏళ్ల తర్వాత తాము అధికారంలోకి వచ్చాక, గ్రూప్-1 నిర్వహించామని, బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే దాదాపు 70వేల ఉద్యోగాలు ఇచ్చామని, తల్లిదండ్రుల సాక్షిగా 70వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలిచ్చామని సీఎం వెల్లడించారు. అందెశ్రీ తనకు ఆత్మ బంధువన్న సీఎం రేవంత్ రెడ్డి, అందెశ్రీ జయంతి సందర్భంగా ఆయన స్మృతి వనానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. తెలంగాణ సమాజానికి ప్రముఖ కవిగా, గాయకుడిగా అందెశ్రీ సుపరిచితులని, అందెశ్రీ జయంతి కార్యక్రమానికి వారి కుటుంబసభ్యులను ఆహ్వానించామని అన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. మిగతా 2లో..



## ఆహార కల్తీపై ఇక ఉక్కుపాదం

- ప్రజల ప్రాణాలతో చెలగామడితే కఠిన చర్యలు
- ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం
- ప్రపంచ దేశాల్లో అమలవుతున్న విధానాలపై అధ్యయనం
- సేంద్రియ ఉత్పత్తుల పేరుతో విచ్చలవిడిగా అమ్మకాలు
- అసెంబ్లీలో చర్చించి సమగ్ర చట్టం రూపకల్పన
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

2లో..

## తెలుగు చిత్రసీమకు అవార్డుల పంట

### ఉత్తమ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్లు'

- ఉత్తమ బాలల చిత్రంగా '35 చిన్న కథ కాదు'
- ఉత్తమ నటుడిగా మమ్ముట్టి, కార్తిక్ ఆర్యన్
- ఉత్తమ నటిగా యామి గౌతమి
- విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులు
- 72వ జాతీయ చలనచిత్ర అవార్డులు ప్రకటించిన కేంద్రం










**హైదరాబాద్, జులై 18 (వార్త వేదిక సూర్య):**

72వ జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఢిల్లీలోని నే షనల్ మీడియా సెంటర్‌లో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈ జాతీయ చల నచిత్ర అవార్డుల విజేతలను శనివారం జ్యూరీ అనౌన్స్ చేసింది. 2024 డిసెంబర్ దాకా సె న్సార్ అయిన సినిమాలను ఈ అవార్డులో ప రిగణించారు. ఇందులో తెలుగు నుంచి బెస్ట్ ఫీ చర్ ఫిల్మ్‌గా కొణిదెల నిహారిక నిర్మించిన కమిటీ కుర్రాళ్లు సినిమాకు అవార్డు దక్కింది. అలాగే ఉత్తమ నటుడి అవార్డును మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి (భ్రమయుగం), కార్తిక్ ఆర్యన్ (చందు ఛాంపియన్) ఇద్దరు సం యుక్తంగా దక్కించుకున్నారు. అలాగే ఉత్తమ నటి అవార్డును యామి గౌతమి (ఆర్టికల్ 370) సొంతం చేసుకున్నారు. 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు మిగతా 2లో..





# యూత్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం

- కాంగ్రెస్‌కు యువతే రాజకీయ మరణశాసనం రాస్తుంది
- 70 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని రుజువు చేస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్
- యువ సంగ్రామ సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, జులై 18 (వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ యువతను యూత్ డిక్లరేషన్ పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇక రాజకీయంగా డెత్ డిక్లరేషన్ తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మూడేళ్ల క్రితం సరూర్‌నగర్ వేదికగా కాంగ్రెస్ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ అమలు కాకపోవడంతో అదే వేదికపై యువత కాంగ్రెస్‌కు రాజకీయ మిగతా 2లో..



## ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

- కేంద్రంపై సంయుక్తంగా ఒత్తిడి తెద్దాం
- దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు తుమ్మల లేఖ
- ఆయిల్ పామ్‌కు కనీస హామీ ధర లేదా దిగుమతి సుంకం 44 శాతానికి పెంచాలని విజ్ఞప్తి

2లో..

# ఎల్‌నినో సవాళ్లకు ముందస్తు కార్యాచరణ

- విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం ఉండొద్దు
- వర్షాభావంతో పెరిగే డిమాండ్‌కు సిద్ధంగా ఉండాలి
- పవర్ అంబులెన్స్‌ల విస్తరణ.. అంగన్‌వాడీలకు సోలార్ విద్యుత్
- ఐటీ కారిడార్‌లో ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్లు
- విద్యుత్ రంగంలో ఏఐ వినియోగం పెంచాలి: భట్టి విక్రమార్క
- సింగరేణికి కొత్త బొగ్గు బ్లాక్‌లు సాధించడంపై దృష్టి

**హైదరాబాద్, జూలై 18 (వార్తా వేదిక సూర్య):**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో భవిష్యత్తులో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను ఎదుర్కొనేలా ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రజలకు నాణ్యమైన, మిగతా 2లో..






వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 60
ఆదివారం 19 జులై, 2026

## ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

హైదరాబాద్, జులై 18 (వార్త వేదిక సూర్య):

జాతీయ వంటనూనెల మిషన్–ఆయిల్ పామ్ (ఎన్ఎంఈఓ–ఓపీ) విజయవంతంగా కొనసాగి, ఆయిల్ పామ్ రైతులకు స్థిరమైన ఆదాయం లభించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు లేఖలు రాస్తూ, ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం సంయుక్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి విజ్ఞప్తి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో 6.50 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఉండగా, ఇప్పటికే 2.73 లక్షల హెక్టార్లలో సాగు విస్తరించిందని, అందులో 2.05 లక్షల హెక్టార్లు దక్షిణాది రాష్ట్రాల్లోనే ఉండటం విశేషమని మంత్రి తెలిపారు. దేశంలో వంటనూనెల స్వయం సమృద్ధి సాధనలో దక్షిణాది రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట దిగుబడి రావడానికి మూడు నుంచి నాలుగు సంవత్సరాలు పడుతుందని, రైతులు భారీ పెట్టుబడులు పెట్టాల్సి వస్తోందని తుమ్మల వివరించారు. అయితే తాజా పండ్ల గెలల (ఎఫ్ఎఫ్బీ) ధరలు అంతర్జాతీయ క్రూడ్ పామ్ ఆయిల్ ధరలు, దిగుమతి సుంకాలపై ఆధారపడటంతో రైతులు తీవ్ర అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకాల్లో తరచూ మార్పులు చేయడం వల్ల రైతులకు లభించే ధరలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. 2018లో 44 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని 2022లో పూర్తిగా తగ్గించగా, 2024లో 27.5 శాతానికి పెంచడం వల్ల రైతులకు కొంత ఊరట లభించిందన్నారు. అయితే 2025 మే 31 నుంచి మళ్లీ దానిని 16.5 శాతానికి తగ్గించడంతో దేశీయ మార్కెట్లో ధరలు పడిపోయి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ పరిస్థితుల్లో క్రూడ్ పామ్ ఆయిల్పై దిగుమతి సుంకాన్ని మళ్లీ 44 శాతానికి పెంచడం లేదా ఆయిల్ పామ్ తాజా పండ్ల గెలలకు మెట్రిక్ టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర ప్రకటించి, సాగు వ్యయం, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటూ కాలానుగుణంగా సవరించే విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దక్షిణాది రాష్ట్రాలు ఈ అంశంపై ఏకమై ప్రధాన మంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తే ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలు పరిరక్షించబడటంతో పాటు దేశంలో వంటనూనెల స్వయం సమృద్ధి లక్ష్య సాధనకు మరింత ఊతం లభిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

## యూత్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం

(మొదటి పేజీ తరువాయి)

మరణశాసనం రాసేందుకు సిద్ధంగా ఉందన్నారు. శనివారం సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సులో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, మహిళలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, వడ్డీలేని రుణాలు తదితర హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో ఒక్కదాన్నీ అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో నోటిఫికేషన్లు కాకుండా 'లూటిఫికేషన్లు' మాత్రమే జరుగుతున్నాయని, కొలువుల జాతర చేస్తామని చెప్పి కుంభకోణాల కుంభమేళా నిర్వహిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు రావడం లేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వారిపై కేసులు నమోదు చేసి అణచివేతకు పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఉద్యోగాలు అడిగిన యువతపై లాఠీచార్జీలు, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. రాహుల్ గాంధీని ఉద్దేశించి హిందీలో మాట్లాడిన కేటీఆర్, తెలంగాణ యువతకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా రాజ్యాంగం గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకత్వం తెలంగాణలో నిరుద్యోగులపై జరుగుతున్న చర్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో లక్షా అరవై రెండు వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రెండు లక్షల ముప్పై రెండు వేల ఉద్యోగాల నియామక ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ అంశంలో మరింత వేగంగా స్పందించి ఉండాల్సిందని అంగీకరించిన కేటీఆర్, గతంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పారు. కొత్తగా 70 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని రుజువు చేస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. ఉద్యోగాల భర్తీపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. యువత ఏ కష్టం వచ్చినా తాను అన్నగా అండగా ఉంటానని, ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో యువత కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతుందని, 2028లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# తొలి ఏడాదిలోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

అందెశ్రీ సమాధి వద్ద సీఎం, మంత్రులు నివాళులర్పించారు.



### అందెశ్రీని నాటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది

అందెశ్రీ తెలంగాణ ఉద్యమకారుడిగా అందరికీ పరిచయమని, అందెశ్రీని తన కుటుంబసభ్యుడిగా, పెద్దన్నగా భావించానని సీఎం తెలిపారు. గడీల ముందు మోకరిల్లనని ధైర్యంగా చెప్పిన కవి అందెశ్రీ అని కొనియాడారు. అందెశ్రీ, గద్దరన్న లాంటి వారితో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారని, అందెశ్రీ, గద్దర్‌ను అవమానించినప్పుడే దొరలను సాగనంపాలని జనం నిర్ణయించుకున్నారని అన్నారు. అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందని, గద్దర్‌ను కూడా ప్రగతిభవన్ గేటు ముందు ఎర్రటి ఎండలో నిలబెట్టారని విమర్శించారు. వారిద్దరన్నీ అవమానించినప్పుడే దొరలను సాగనంపాలని జనం నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం, ఆయన తనకు ఆత్మబంధువని, కుటుంబ సభ్యుడిగా, పెద్దన్నగా భావించానని అన్నారు. అందెశ్రీ పాటలు లక్షలాది మందిలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాయని, తనలోనూ ఉద్యమ చైతన్యాన్ని రగిలించాయని పేర్కొన్నారు. గ్రూప్ పరీక్షలు నిర్వహించి నిజంగా ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. కేవలం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లు లీక్ చేయడం ద్వారా కోట్లు సంపాదించారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులు, బంధువులకే ఉద్యోగాలు, పదవులు కట్టబెట్టారని, కష్టపడి చదివిన నిరుద్యోగులను నిరాశపరిచారని విమర్శించారు. గతంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలను ప్రస్తావించిన సీఎం, తెలంగాణను శవాలమయంగా మార్చింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్న ఆయన, గత ప్రభుత్వం రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని ప్రతిపక్ష నేతలు నిస్సిగ్గుగా చెబుతున్నారని సీఎం మండిపడ్డారు. నిరుద్యోగులు, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా బీఆరఎస్ పాలకులు ఆలోచించారా? 16 ఏళ్ల తర్వాత.. మేం అధికారంలోకి వచ్చాక గ్రూప్‌1 నిర్వహించాం. బీఆరఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలిచ్చాం. తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ ఉద్యోగ నియామక పత్రాలిచ్చాం. కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం శ్రీమంతుల్ని చేసింది. అలాంటి రాష్టానికి వాళ్లు తిరిగి ఏమిచ్చారు? ఉన్నదంతా దోచుకున్నారు. కేసీఆర్ 1000 ఎకరాల్లో, కేటీఆర్ 100 ఎకరాల్లో, హరీశ్‌రావు 50 ఎకరాల్లో, కవిత 25 ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. విరు నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎలా మారారు? కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అప్పుడే క్షమించారని అనుకుంటున్నారా? నేను ఉన్నంతవరకు మరోసారి వి సర్కారును రానివ్వను. తెలంగాణను దోచుకోవాలని చూస్తే.. అందెశ్రీ మళ్లీ పాటై పుడతాడని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఆహార కల్తీపై ఇక ఉక్కుపాదం

హైదరాబాద్, జులై18 (వార్త వేదిక సూర్య):

ఆహార, ఔషధాల కల్తీని నిరోధించేందుకు కఠిన చట్టం రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు, ఆహార పదార్థాల కల్తీ వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి సవిక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు.. పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. మార్కెట్లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో భారీ ధరలకు అమ్ముతున్నారని, అవి సేంద్రియ ఉత్పత్తులేనని నిర్ధరించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు.. ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. కల్తీలకు సంబంధించి సమాచార సేకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలని సీఎం దిశానిర్దేశం చేశారు.ఈ క్రమంలో తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సవిక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించిన అనంతరం బిల్లుకు తుది రూపం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. కల్తీల నియంత్రణలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలు, విధానాలను అధ్యయనం చేసి వాటిలో ఉత్తమ పద్ధతులను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో 'క్యూర' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ వ్యవస్థను అమలు చేసి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపింది. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. రసాయన అవశేషాలు, కల్తీ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కల్తీలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సవిక్షలో డిజిపి ఆనంద్, సిఎస్ సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో సవాళ్లకు ముందస్తు కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

నిరంతరాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ శాఖ సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల తాగునీటి అవసరాలు, రైతులకు సాగునీటి పంపింగ్‌కు అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి తెలిపారు. విద్యుత్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ శాఖల విద్యుత్ బకాయిల వసూళ్లను వేగవంతం చేసి డిస్కంల ఆర్థిక క్రమశిక్షణను బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించే కార్యాచరణ రూపొందించాలని, మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్‌లో ఏర్పాటు చేసిన మోడల్ సబ్‌స్టేషన్ తరహాలో ఇతర సబ్‌స్టేషన్లను కూడా ఆధునికీకరించాలని ఆదేశించారు. కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్ వంటి భూమి కొరత ఉన్న ప్రాంతాల్లో ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్ల ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 108 తరహాలో ప్రారంభించిన పవర్ అంబులెన్స్ సేవలను మరింత విస్తరించాలని, విద్యుత్ లోపాలు తలెత్తిన వెంటనే స్పందించేలా జీపీఎస్ ఆధారిత వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. విద్యుత్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు ఉద్యోగులు కూడా భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. సమీక్షలో టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి.పాటిల్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీటీఆర్-ఫీడర్ మ్యాపింగ్, ఎనర్జీ ఆడిట్, డిజిటల్ సేవలు, విద్యుత్ పంపిణీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం తదితర అంశాలను వివరించారు. గృహజ్యోతి పథకం కింద ప్రభుత్వం డిస్కంలకు బిల్లుల మొత్తాన్ని పూర్తిగా చెల్లించడంతో సంస్థల ఆర్థిక పరిస్థితి బలోపేతమైందని తెలిపారు. దీనిపై స్పందించిన భట్టి విక్రమార్క, డీటీఆర్ మ్యాపింగ్‌ను నిర్ణీత గడువులో పూర్తి చేసి విద్యుత్ శాఖలో ఏఐ ఆధారిత సాంకేతికతను విస్తృతంగా అమలు చేయాలని ఆదేశించారు.

### సింగరేణికి కొత్త బొగ్గు బ్లాక్‌లు కీలకం

రాష్ట్ర ఇంధన భద్రతను బలోపేతం చేయాలంటే సింగరేణి కొత్త బొగ్గు బ్లాక్‌లను తప్పనిసరిగా సాధించాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇటీవల మైనింగ్ లీజు పొందిన తాడిచర్ల-2 బ్లాక్‌లో నిర్ణీత గడువులో అన్ని అనుమతులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కోయగూడెం-3, సత్తుపల్లి-3 బ్లాక్‌లను సింగరేణికి దక్కేలా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనలో వైఫల్యం కారణంగా ప్రస్తుతం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని భట్టి పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నందున నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సమావేశంలో ఎనర్జీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్‌తో పాటు జెన్‌కో, డిస్కంల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భాజపా నేతల్లో ఎలాంటి విభేదాల్లేవు

హైదరాబాద్, జులై18 (వార్త వేదిక సూర్య):



తెలంగాణ భాజపా నేతల్లో ఎలాంటి విభేదాలు లేవని, అందరం కలసి అధికారం కోసం కృషి చేస్తున్నామని బిజెపి ఎంపి లక్ష్మణ్ అన్నారు. బండి సంజయ్, ఈటెల రాజేందర్ మధ్య ఉన్న విభేదాలపై ఆయన స్పందించారు. కీలక నేతల మధ్య విభేదాలపై అధిష్ఠానం దృష్టి సారించింది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపి ఈటల రాజేందర్ తో ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్ భేటీ అయ్యారు. ఎంపి లక్ష్మణ్ నివాసంలో ఇరువురు నేతలతో గంట పాటు సమావేశం జరిగింది. పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని అభయ్ పాటిల్ వారికి సూచించారు. కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించిన అంశాల్లో ఇద్దరూ కలిసి పని చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే.. అంతర్గతంగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు. అనంతరం ఇరువురు నేతలతో కలిసి ఎంపీ లక్ష్మణ్ విడియాతో మాట్లాడారు. తెలంగాణలో భాజపాను అధికారంలోకి తీసుకురావడంపై చర్చించినట్లు తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్‌పై కోపం ఉందని, అలాగే బీఆరఎస్‌పై నమ్మకం లేదని తెలిపారు. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లు పెరుగుతాయని, జమిలి ఎన్నికలు జరుగుతాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. భాజపాను అధికారంలోకి తెచ్చేందుకు తామంతా కలిసి పనిచేస్తామని వివరించారు. తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ.. ఆ దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేదాలను తొలగించి.. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ఎంతో కాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిర్చారు. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందుకు రంగంలోకి దిగిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్.. నేడు ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వహించారు. ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండి మధ్య రాజీ కుదిర్చారు. విభేదాలు పక్కనపెట్టి.. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని ఇద్దరు నేతలకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. భేటీ అనంతరం విడియా ముందుకు బీజేపీ నేతలు.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హావిలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందంటూ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై మోదీ ప్రత్యేక చొరవ చూపారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# తెలుగు చిత్రసీమకు అవార్డుల పంట

(మొదటి పేజీ తరువాయి)

అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అం తేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహ రించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొ ట్టిన ఈ మవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించి న గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణ గారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమెన సెట్స్, విజువల్స్‌తో అలరించినం దుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. 'ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం, 'ఒక్క రోజులో ఒక అరగంట నాకు నచ్చినట్టు గడవలేదు. దానికి జీవితాంతం ఏడుస్తూ కూర్చోలేను కదా' వంటి సంభాషణలతో అలరించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. ఇలాంటి అద్భుతమైన సంభాషణలను రాసి జీవిత సత్యాలెన్నో చెప్పిన దర్శకుడు వెంకీ అట్లూరి ఉత్తమ రచయితగా జాతీయ అవార్డు దక్కింది. మాస్‌నే కాదు, బాక్సా ఫీస్‌ను ఓ ఊపు ఊపేసిన చిత్రం 'పుష్ప2'. ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మవీని ఆద్యంతం అలరించేలా తీర్చిదిద్దిన దర్శకుడు సుకుమార్ ఉత్త మ స్క్రీన్‌ప్లే రచయిత కేటగిరిలో అవార్డుకు ఎంపిక కాగా, ఉత్త మ కాస్ట్యూమ్ డిజైనర్‌గా దీపాలి నూర్, సీతల్ శర్మలకు అవా ర్డు దక్కింది. చిన్న చిత్రం కాదు.. ప్రతి ఒక్కరి మనుసుల్ని హ త్తుకునేంత పెద్ద చిత్రమనించింది '35 చిన్న కథ కాదు'. ఇప్పు డు జాతీయ అవార్డుల్లో ఉత్తమ బాలల చిత్రంతో పాటు, ఉత్తమ బాల నటుడిగా అరుణ్‌దేవ్ పోతుల ఎంపిక య్యారు.

### అవార్డుల కంప్లీట్ లిస్ట్

ఉత్తమ తెలుగు చిత్రం - కమిటీ కుర్రోళ్లు
ఉత్తమ పాపులర్ చిత్రం - కల్కి 2798 ఏడీ
ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథ కాదు
ఉత్తమ మేకప్ - పి.రవికుమార్ (కమిటీ కుర్రోళ్లు)
బెస్ట్ స్క్రీన్‌ప్లే రైటర్ (ఒరిజనల్) - సుకుమార్ (పుష్ప-2)
బెస్ట్ డైలాగ్ రైటర్ - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
బెస్ట్ కాస్ట్యూమ్ డిజైనర్ - దీపాలి నూర్, శీతల్ శర్మ (పుష్ప-2)
బెస్ట్ ప్రొడక్షన్ డిజైనర్ - నితిన్ జిహానీ చౌదరి (కల్కి 2798 ఏడీ)
ఉత్తమ చిత్రం - ఆర్టికల్ 370
ఉత్తమ నటుడు - మమ్ముట్టి, కార్తీక్ ఆర్యన్ (ఇద్దరికీ)
ఉత్తమ నటి - యామీ గౌతమ్ (ఆర్టికల్ 370)
ఉత్తమ దర్శకుడు-రాజ్‌కుమార్ పెరియస్వామి (అమరన్)
ఉత్తమ నేపథ్య గాయని - వైకోం విజయలక్ష్మి (ఏఆర్ఎం)
ఉత్తమ నేపథ్య గాయకుడు - అభయ్ జోధ్ పుర్కర్
బెస్ట్ సినిమాటోగ్రఫర్ - జలాల్ (భ్రమయుగం)
ఉత్తమ జాతీయ సమైక్యతా చిత్రం - కెప్టెన్ మిల్లర్ (తమిళం)
బెస్ట్ ఎడిటర్ - కలైవన్నన్ (అమరన్)
బెస్ట్ సౌండ్ డిజైనర్ - మానస్ చౌదరి (భూల్ బులియా)
బెస్ట్ స్క్రీన్‌ప్లే రైటర్ - యోగేశ్ దేశ్‌పాండే
ఉత్తమ పాటల రచయిత – మనోజ్ ముంతాసిర్ (మైదాన్)
ఉత్తమ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ – జీవీ ప్రకాశ్ కుమార్ (అమరన్)
ఉత్తమ సంగీత దర్శకుడు (పాటలు) - శశ్వంత్ సచ్‌దేవ్ (ఆర్టికల్ 370)
ఉత్తమ తమిళ చిత్రం - రాయన్
ఉత్తమ మలయాళ చిత్రం - ఫెమినిస్ట్ ఫాతిమా
ఉత్తమ కన్నడ చిత్రం - మిథ్య (ఇల్యూజన్)
ఉత్తమ హిందీ చిత్రం - శ్రీకాంత్
ఉత్తమ గుజరాత్ చిత్రం - మారన్ (ద హంట్)
ఉత్తమ బెంగాలీ చిత్రం - చల్‌చిత్ర ఎఖో
బెస్ట్ ఫిల్మ్ క్రిటిక్ - సంజీవ్ శ్రీవాస్తవ (హిందీ)
సినిమాలపై ఉత్తమ పుస్తక రచయిత – ప్రదీప్‌కుమార్ శెట్టి (కన్నడ)
నాన్‌ఫీచర్ ఫిల్మ్ క్యాటగిరీ: స్పెషల్ మెన్షన్ - ద చోలా డోరా ఔర్ సూయి
నాన్‌ఫీచర్ ఫిల్మ్ క్యాటగిరీ: స్పెషల్ మెన్షన్ - భద్రకాళి నాటకం
నాన్‌ఫీచర్ ఫిల్మ్ క్యాటగిరీ: బెస్ట్ స్క్రిప్ట్ - ఓబుర్
నాన్‌ఫీచర్ ఫిల్మ్ క్యాటగిరీ: బెస్ట్ సినిమాటోగ్రఫీ - లైవ్ ఇన్ లూమ్
నాన్‌ఫీచర్ ఫిల్మ్ క్యాటగిరీ: బెస్ట్ డైరెక్షన్ - ఆనంద్ రాయ్ (స్టాట్యూ ఆఫ్ యూనిటీ)
నాన్‌ఫీచర్ ఫిల్మ్ క్యాటగిరీ: బెస్ట్ డాక్యుమెంటరీ-రామ్ నమీ
స్పెషల్ మెన్షన్ - మేయళగన్ (తమిళం)
స్పెషల్ మెన్షన్ - తమిళ చిత్రం కెప్టెన్ మిల్లర్ (ధనుష్




# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



కూకట్ పల్లి, జూలై 18 (వార్త వేదిక సూర్య):
ఆర్.ఆర్. విద్యా భవన్ హైస్కూల్ ఆధ్వర్యంలో, మల్లారెడ్డి హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వెంకటేశ్వర నగర్ కూకట్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు స్థానిక ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మల్లారెడ్డి హాస్పిటల్‌కు చెందిన నిపుణులైన వైద్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొని ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మరింత వైద్య చికిత్స అవసరమైన వారికి మల్లారెడ్డి హాస్పిటల్‌లో రాయితీ ధరలతో చికిత్స పొందేందుకు ప్రత్యేక రిఫరల్ కార్డులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ వి. సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సూర్యకుమారి, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖులు శ్రీ చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్రీ మాయ రాజయ్య, శ్రీ దేవేందర్ రెడ్డి, శ్రీ ఎల్లా రెడ్డి తదితరులు సందర్శించి, సమాజ సేవా దృక్పథంతో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్.ఆర్. విద్యా భవన్ హైస్కూల్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే విద్యా, ఆరోగ్య మరియు సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపింది. కార్యక్రమ విజయానికి సహకరించిన మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది మరియు పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతుల భూముల అక్రమ స్వాధీనం దారుణం : పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి





**-తెల్లవారుజామునే పోలీసులతో గ్రామాన్ని దిగ్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధం**

**-రైతుల భూములను బలవంతంగా లాక్కుంటే సహించేది లేదు**

**-బాధితులకు అండగా బీఆర్ఎస్ శ్రేణుల న్యాయపోరాటం**

రాజేంద్రనగర్, జులై 18 (వార్త వేదిక సూర్య ) :
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామంలో 650 ఎకరాల రైతు భూములను కోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా, బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం తెల్లవారుజాము నుంచే వందలాది మంది పోలీసులతో బహదూర్‌గూడ గ్రామాన్ని దిగ్బంధించి, తమ భూములను కాపాడుకునేందుకు నిరసన తెలుపుతున్న రైతులను, మహిళలను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములపై కోర్టు 'స్టేటస్ కో' (యథాతథ స్థితి) ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ, వాటిని బేఖాతరు చేస్తూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. గ్రామంలో జరుగుతున్న అన్యాయాన్ని అడ్డు కునేందుకు, రైతులకు మద్దతుగా వెళ్లిన తనను మరియు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకుని నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని కార్తీక్ రెడ్డి దుయ్యబట్టారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను, రైతుల ఆవేదనను అణచివేయలేరని ఆయన హెచ్చరించారు. రైతుల పొట్ట కొట్టి, భూములను బలవంతంగా లాక్కోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం. అరెస్టులకు బీఆర్ఎస్ భయపడదు. బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు, వారి భూములపై పూర్తి హక్కులు దక్కే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున క్షేత్రస్థాయి నుంచి న్యాయస్థానాల వరకు మా పోరాటం కొనసాగుతుంది అన్నారు. బాధిత రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తక్షణమే ప్రభుత్వం ఈ భూస్వాధీన ప్రక్రియను నిలిపివేసి, అరెస్టయిన రైతులను, గ్రామస్తులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# శంషాబాద్‌లో ఉద్రిక్తత

**- బీజేపీ నేత తోకల శ్రీనివాస్ రెడ్డి గృహనిర్బంధం, అరెస్ట్**

**- బహదూర్ గుడాలో బుల్లెట్ ట్రైన్ టర్మినల్ భూసేకరణపై రైతుల నిరసన**

**- బాధితులకు మద్దతుగా వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు**

**- లాఠీ-ఛార్జ్, ఘర్షణ వాతావరణం.. పలువురు కార్యకర్తలకు గాయాలు**

**- కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు.. అక్రమ అరెస్టులపై బీజేపీ ఆగ్రహం**

రాజేంద్రనగర్, జులై 18 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మండలం బహదూర్ గుడా గ్రామంలో బుల్లెట్ ట్రైన్ టర్మినల్ భూసేకరణ ఉద్రిక్తతకు దారితీసింది. టర్మినల్ పేరుతో రైతుల భూములను సేకరించడాన్ని నిరసిస్తూ గత కొన్ని రోజులుగా స్థానిక రైతులు ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో బాధితులకు సంఘీభావం తెలిపేందుకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు (కంటెస్టెడ్ ఎమ్మెల్యే) తోకల శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు శనివారం ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో గృహనిర్బంధం చేశారు. ?పోలీసుల ఆంక్షలను ధిక్కరించి ఆయన ముందుకు సాగడానికి ప్రయత్నించడంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు, బీజేపీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ లాఠీఛార్జ్‌లో పలువురు పార్టీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. రైతులకు మద్దతు తెలిపేందుకు శాంతియుతంగా వెళ్తున్న నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు కోసం శంషాబాద్ రైతులు తమ భూములను త్యాగం చేశారు. ఇప్పుడు మళ్లీ ప్రజా అవసరాల పేరిట దశాబ్దాలుగా భూమినే నమ్ముకుని జీవిస్తున్న పేద రైతులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు న్యాయం? రికార్డులలో సర్వే నెంబర్లను మాయం చేస్తూ, ఉన్న నెంబర్ల విస్తీర్ణాన్ని ఇష్టారాజ్యంగా పెంచుతూ పేదలను నడిరోడ్డుపై పడేస్తున్నారు. రైతు కడుపు కొట్టి ఏ ఒక్కరూ బాగుపడినట్లు చరిత్రలో లేదు అని అధికారుల తీరుపై మండిపడ్డారు.?ముఖ్యంగా ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు సివిల్ డ్రెస్సుల్లో వచ్చి కార్యకర్తలపై విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రైతుల పక్షాన నిలబడినందుకు అక్రమంగా నిర్బంధించారని, రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం ఆగేదే లేదని తోకల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

తోకల శ్రీనివాస్ రెడ్డి అరెస్టును నిరసిస్తూ డివిజన్ ప్రెసిడెంట్ గోదా పాండు, సీనియర్ నాయకులు యాదవ్ అడికే, జనార్ధన్ రావుల, భాస్కర్, సంతు గౌడ్, బుచ్చిరెడ్డి, తలారి చిన్న, మన్మోహన్ రెడ్డి, ఎల్వి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, నవర మురళీధర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శంకర్ రెడ్డి, కూపర్ రామారావు, శేఖర్ తదితరులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యాయం జరిగే వరకు భూసేకరణను అడ్డుకుని తీరుతామని బీజేపీ స్పష్టం చేశారు.



## పిల్లల చదువుపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి పెట్టాలి

**- ఎంఈఓ వెంకటేశం**

రాజేంద్రనగర్, జులై 18 ( వార్త వేదిక సూర్య ) :
మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం పేరెంట్స్--టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశం మాట్లాడుతూ, పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు, పిల్లలు చదువులో ఏ స్థాయిలో ఉన్నారు, ఇంటి వద్ద చదువుపై ఎంత శ్రద్ధ చూపుతున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేసి మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. మండలంలోని ప్రతి పాఠశాలలో నిర్వహించిన ఈ సమావేశాల్లో ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో వారి పిల్లల విద్యా పురోగతిపై చర్చించి, మరింత మెరుగైన విద్య అందించేందుకు పరస్పర సహకారం అవసరమని వివరించారు.

## విద్యార్థుల పురోగతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం: ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్

రాజేంద్రనగర్, జులై 18 ( వార్త వేదిక సూర్య ) :



వట్టినాగులపల్లి ఉన్నత పాఠశాలలో తల్లి దండ్రుల--ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే తల్లిదండ్రులు తరచూ పాఠశాలను సందర్శించి తమ పిల్లల విద్యా పురోగతి, క్రమశిక్షణ, అభ్యాస స్థాయిని ఉపాధ్యాయులతో చర్చించి తెలుసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం పరస్పర సహకారంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## కేజీఆర్‌సీఈటీ కళాశాలలో ఘనంగా 15వ గ్రాడ్యుయేషన్ డే

మొయినాబాద్ మున్సిపాలిటీ జూలై 18 ( వార్తా వేదిక సూర్య)




చిలుకూరు రెవెన్యూ పరిధిలో గల కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కేజీఆర్‌సీఈటీ లో 15వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని 2026 జూలై 18న జేపీఎల్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైక్రోసాఫ్ట్ సొల్యూషన్స్ టెక్నాలజీ ఢ ప్రొడక్ట్ లీడర్ శ్రీ సునీల్ సత్యవోలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. సాయి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన, డైరెక్టర్ డా. రోహిత్ కందకట్ల సమక్షంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు మరియు పట్టభద్రులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎస్. సాయి సత్యనారాయణ రెడ్డి పట్టభద్రులను అభినందిస్తూ, వృత్తి నైతిక విలువలను పాటించాలని, జీవితాంతం నేర్చుకునే దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సమాజంపై సానుకూల ప్రభావం చూపే బాధ్యతాయుత నాయకులుగా ఎదగాలని సూచించారు. డైరెక్టర్ డా. రోహిత్ కందకట్ల విద్యార్థులు ఆవిష్కరణ, నిరంతర అభ్యాసం మరియు వృత్తి నైపుణ్యాల ద్వారా ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి శ్రీ సునీల్ సత్యవోలు నాయకత్వ లక్షణాలు, మార్పులకు అనుగుణంగా మలుచుకునే సామర్థ్యం, నైతిక విలువలు మరియు నిరంతర అభ్యాసం విజయానికి కీలకమని పేర్కొంటూ విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.ఈ కార్యక్రమంలో బీ.టెక్., ఎం.టెక్., ఎంబీఏ కోర్సులకు చెందిన అర్హులైన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. కళాశాల మరియు విభాగాల టాపర్లకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేయగా, వినూత్న స్టార్టప్‌లను స్థాపించిన విద్యార్థి పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ పట్టభద్రులతో గ్రాడ్యుయేషన్ ప్రతిజ్ఞ చేయించి, వృత్తి నైతికత, సమాజ సేవ మరియు జీవితాంతం నేర్చుకునే సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. ముఖ్య అతిథి సత్కారం, కృతజ్ఞతా ప్రసంగం, జాతీయ గీతాలాపన మరియు గ్రూప్ ఫోటోతో కార్యక్రమం ముగిసింది.

ఈ కార్యక్రమాన్ని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగాధిపతి ప్రొఫెసర్ ఎల్. గోవర్ధన్ కన్వీనర్‌గా సమర్థవంతంగా నిర్వహించగా, ఆయన ప్రణాళికాబద్ధమైన సమన్వయంతో కార్యక్రమం నిర్వహించారు



## పి.వి. వెంకయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన జనసేన నాయకులు: ప్రేమ కుమార్

కూకట్ పల్లి జూలై 18 (వార్త వేదిక సూర్య)
ఈ రోజు కె పి హెచ్ బి కాలనీ సీనియర్ నాయకుడు శ్రీ పి.వి. రమణ తండ్రి, శ్రీ పి. వెంకయ్య గారు పరమపదించారు. విషయం తెలియగానే కూకట్పల్లి నియోజక వర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ గారు , జనసేన నాయకులు కొల్లా శంకర్ గారు వారి నివాసానికి వెళ్లి వెంకయ్య గారి పార్థివదేహానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## యువ సంగ్రామ సదస్సుకు వెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనే: బీఆర్ఎస్ ఆగ్రహం

రాజేంద్రనగర్, జులై 18 ( వార్త వేదిక సూర్య ) :



యువత సమస్యలపై గళమెత్తుతున్న తమ నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. యువ సంగ్రామ సదస్సుకు హాజరయ్యేందుకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌ను గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయస్థానం అనుమతి ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు సదస్సుకు అనుమతి ఇచ్చినప్పటికీ బీఆర్ఎస్ నాయకులను కార్యక్రమానికి వెళ్లకుండా ప్రభుత్వం అడ్డుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత తరఫున పోరాడుతున్న నాయకులను నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా అభివర్ణించారు. ఈ చర్యలకు నిరసనగా సర్కిల్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఏరోళ్ల యాదయ్య, సరికొండ దుర్గేష్, వీర్లపల్లి నవీన్ కుమార్, నాగేష్, విజయ్, గిర్రిబాబు, రాము యాదవ్, యాదయ్య, నికిలేష్, ధీరజ్, చింటూ, సతీష్, నాని, అఖిల్, నీరజ్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నికిలేష్ రెడ్డి, అనుదీప్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రకటించారు. అనంతరం బీఆర్ఎస్ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో యువ సంగ్రామ సదస్సులో పాల్గొని ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.

## నేడు పోలింగ్ కేంద్రాల్లో బి.యల్.ఓలు అందుబాటులో ఎన్యుమరేషన్ ఫారాలను తప్పనిసరిగా పూర్తి చేసి వెంటనే సమర్పించండి

**- మండల రెవిన్యూ అధికారి బొమ్మ రాములు**

రాజేంద్రనగర్, జులై 18 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శాస్త్రీపురం, మైలార్ దేవులపల్లి, లక్ష్మీగూడ, కాటేదాన్, బుద్వేల్ ప్రాంతాల ఓటర్లకు ఎ.ఈ.ఆర్.ఓ, తహశీల్దార్ బొమ్మ రాములు ముఖ్య విజ్ఞప్తి చేశారు. తేది 19న (ఆదివారం) సంబంధించిన అన్ని పోలింగ్ కేంద్రాల్లో బి.యల్.ఓలు ప్రత్యేకంగా అందుబాటులో ఉండి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి, పూర్తి చేసిన ఫారాలను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ప్రతి అర్హ ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత ప్రాంతాల ఓటర్లు తమ పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాన్ని తీసుకుని, అందులోని వివరాలను పూర్తిగా, స్పష్టంగా నింపి ఎలాంటి ఆలస్యం చేయకుండా అదే రోజు బి.యల్.ఓకు అందజేయాలని కోరారు.

ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదు కావాలంటే ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని, ఇది ప్రతి ఓటరు బాధ్యత అని అధికారులు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణలో నిర్లక్ష్యం చేయకుండా, కుటుంబ సభ్యులు కూడా పరస్పరం అవగాహన కల్పించి సమయానికి ఫారాలను సమర్పించాలని సూచించారు. శాస్త్రీపురం, మైలార్ దేవులపల్లి, లక్ష్మీగూడ, కాటేదాన్, బుద్వేల్ ప్రాంతాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి వెంటనే బి.యల్.ఓలకు అందజేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఎ.ఈ.ఆర్.ఓ, తహశీల్దార్ బొమ్మ రాములు విజ్ఞప్తి చేశారు.

# యువ సంగ్రామ సదస్సుకు రాజేంద్రనగర్ నుంచి పోటెత్తిన యువత

**సరూర్‌నగర్ వైపు భారీ ర్యాలీ**

**- ప్రజాస్వామ్య పద్ధతిలో నిరుద్యోగ సమస్యలపై పోరాడుతాం: బిఆర్ఎస్ నేత ఎస్. వెంకటేష్**

రాజేంద్రనగర్, జులై 18 ( వార్త వేదిక సూర్య ) :
సరూర్‌నగర్‌లో నిర్వహించిన "యువ సంగ్రామ సదస్సు"కు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు, నిరుద్యోగ యువత భారీ సంఖ్యలో తరలివెళ్లారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆదేశాల మేరకు కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతాల నుంచి యువత నినాదాలు చేస్తూ, పార్టీ జెండాలు, ప్లకార్డులతో ర్యాలీగా బయలుదేరింది. కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. హైకోర్టు అనుమతి ఉన్నప్పటికీ సదస్సుకు వెళ్లే మార్గంలో పోలీసుల ద్వారా అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. నిరుద్యోగ యువత హక్కుల సాధన, ఉద్యోగాల భర్తీ, ఎన్నికల హామీల అమలు కోసం యువ సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నామని, ప్రజాస్వామ్యబద్ధంగా తమ గళాన్ని వినిపించేందుకు యువత పెద్ద ఎత్తున తరలివచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి భాస్కర్, ఉప్పల్ శ్రీను, వెంకటరమణ, అశోక్ కుమార్, సునీల్, అనిల్, రాజ్‌కుమార్, బొడ్రాయి శివ, సరికొండ దుర్గేష్, యాదయ్య, సులేమాన్, జహీర్ ఖాన్, మొహమ్మద్ నహీముద్దీన్, శివ, పైల్వాన్ రాజు, కార్తీక్, తిరుపతి తదితర నాయకులతో పాటు వందలాది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 60
ఆదివారం
19, జులై 2026

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు

**ప్రతి ఓటరికి సరైన నమోదు**

**ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమైన పునాది**

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్**



కూకట్ పల్లి, జూలై 18 (వార్త వేదిక సూర్య) :
"ప్రతి అర్హుడికి ఓటు హక్కు -- ప్రతి ఓటరికి సరైన నమోదు" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని స్థానిక మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమైన పునాది అని అన్నారు. ఓటరు జాబితా కచ్చితత్వం, పారదర్శకత, సమగ్రతను మరింత బలోపేతం చేయడంలో ఎస్ఐఆర్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు మాత్రమే కాకుండా ప్రతి అర్హత కలిగిన వివరాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. "సరైన ఓటరు జాబితా రూపొందడం అంటే ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా భావించి తమ వంతు సహకారం అందించాలి" అని ఆయన పేర్కొన్నారు. అలాగే కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారు, పరిసర ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించి, వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ్ రెడ్డి, నాయకులు యాదగిరి గౌడ్, అశోక్ గౌడ్, అభిషేక్ గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి, యలమంచి ఉదయ్ కిరణ్, మానేపల్లి సాంబశివరావు, దార్గుపల్లి ప్రభాకర్, కమ్మినేని వాసు తదితరులు పాల్గొన్నారు. అలాగే డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కాలనీవాసులు, టీం పట్వారి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.






## బహదూర్ గూడలో రణరంగం

**మీడియా, పోలీసులపై విచక్షణారహితంగా దాడి!**

రాజేంద్రనగర్, జులై 18 ( వార్త వేదిక సూర్య ) :
శంషాబాద్ మండలం బహదూర్ గూడ భూ వివాదం మరోసారి తీవ్ర రూపం దాల్చింది. నివురు గప్పిన నిప్పులా ఉన్న వివాదం ఒక్కసారిగా భగ్గుమనడంతో బహదూర్ గూడ రణరంగంగా మారింది. ఆందోళన కారులు తీవ్ర ఉద్రిక్తతకు దారితీసేలా ప్రవర్తించడంతో పరిస్థితి చేతులు దాటిపోయింది. వివాదాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై రైతులు, ఆందోళనకారులు విచక్షణారహితంగా భౌతిక దాడులకు తెగబడ్డారు. వాస్తవాలను సమాజానికి చూపిస్తున్నారనే కక్షతో మీడియాపై దాడికి పాల్పడటం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది.?అంతటితో ఆగకుండా, పరిస్థితిని అదుపు చేయడానికి ప్రయత్నించిన పోలీసులపై ఆందోళనకారులు రెచ్చిపోయారు. ఖాకీలపైకి రాళ్లు, కుర్చీలు విసురుతూ అరాచకం సృష్టించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులపైనే ఈ స్థాయిలో దాడులు జరగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.ప్రస్తుతం బహదూర్ గూడలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. రంగంలోకి దిగిన అదనపు పోలీస్ బలగాలు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

## "సరైన ఓటర్ల జాబితా... బలమైన ప్రజాస్వామ్యానికి పునాది"

**బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్**

సికింద్రాబాద్, జూలై 18(వార్త వేదిక సూర్య)



"సరైన ఓటర్ల జాబితా... బలమైన ప్రజాస్వామ్యానికి పునాదాని" బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ గోకుల్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో ప్రజల నుంచి ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను స్వీకరించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, అపార్ట్‌మెంట్లు మరియు నివాస ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, సవరణ, మార్పులు, చిరునామా నవీకరణకు సంబంధించిన దరఖాస్తులను సేకరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అఖిల పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు కర్నాటి వజ్రమ్మ వెంకటేశం కు జ్ఞాపికను అందజేసిన చేరుపల్లి కృష్ణ

గట్టుప్పల.జులై 18.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రం లోని చేనేత సహకార సంఘం అధ్యక్షురాలిగా కర్నాటి వజ్రమ్మ వెంకటేశం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కలసి చేనేత రాట్నం జ్ఞాపికను పద్మశాలి యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు చేరుపల్లి కృష్ణ వారికి అందజేసి నూతన చేనేత కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు .ఉపాధ్యక్షుడు పిషికే రాంబాబు,కార్యదర్శి దోర్నాల నరేందర్ కోశాధికారి జెల్లా మహాలక్ష్మి డైరెక్టర్లు సామల యాదయ్య, నారని జగన్,నామని వెంకటేశం,చేరుపల్లి చంద్రమోలి,చిలుకూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## చేనేత సహకార సంఘం అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరణ

గట్టుప్పల్.జులై 18.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రం లో చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షురాలు గా కర్నాటి వజ్రమ్మ వెంకటేశం శనివారం బాధ్యతలు చేపట్టారు. మొదటగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి బాధ్యతలు చేపట్టారు .అనంతరం వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి సంఘం అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం, ఉపాధ్యక్షుడు పిషికే రాంబాబు, కార్యదర్శి దోర్నాల నరేందర్, జెల్లా మహాలక్ష్మి, డైరెక్టర్లు సామల యాదయ్య నారని జగన్ నామని వెంకటేశం,చేరుపల్లి చంద్రమోలి,చిలుకూరి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

గట్టుప్పల.జులై 18.వార్త వేదిక సూర్య:



మండల కేంద్రంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను శని వారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటిసి కర్నాటి వెంక టేశం పాల్గొని వారు మాట్లాడుతూ తెలం గాణ మలిదశ ఉద్యమంలో జగదీశ్ రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉమ్మడి నల్గొండ జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత జగదీష్ రెడ్డిదని అన్నారు రాబోయే కాలంలో ఆయన నాయకత్వంలో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతయాన్నారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడెం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకురి శంకర్, మాజీ ఎంపిటిసి గోరిగే సత్తయ్య, బండారు చంద్రయ్య, పున్న కిషోర్, చిలుకూరి అంజయ్య, ఐతగోని హనుమంతు నారని జగన్, పున్న ఆనంద్,పిషికే రాంబాబు, జూలూరి పురుషోత్తం,తీరందాసు ఆనంద్,చేరుపల్లి కృష్ణ,పోరెడ్డి ముత్తరెడ్డి,దోర్నాల అమరెందర్ పులిపాటి వెంకటేశం,దుబ్బాక మల్లేశం,చేరుపల్లి నగేష్,చిలువేరు అయోధ్య, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బోగస్ యూత్ డిక్లరేషన్ ను ఎండగట్టాలి

**మూసాపేట్ డివిజన్ నుండి యువ సంగ్రామం సభకు భారీగా తరలిన యువత**

కూకట్ పల్లి, జూలై 18 (వార్త వేదిక సూర్య) :
గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బోగస్ యూత్ డిక్లరేషన్ ను ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన యువ సంగ్రామం సభకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలమేరకు మూసాపేట్ డివిజన్ నుండి మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో యువత భారీగా తరలి వెళ్లారు. అనంతరం మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తుంది తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు తూము మనోజ్, అక్షయ్, రాజేష్, గిరీష్, గణపతి, ఉప్పు సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడిని గుర్తించిన వారు వెంటనే సమాచారం ఇవ్వండి: నార్సింగి పోలీసులు

రాజేంద్రనగర్, జులై 18 ( వార్త వేదిక సూర్య ) :



నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, మృతుడి గుర్తింపు కోసం ప్రజల సహకారం కోరారు. ఈ నెల 11వ తేదీ ఉదయం సుమారు 11:30 గంటలకు నార్సింగి శుక్రవారం మార్కెట్ రోడ్డుపై ఓ గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని, అత్యవసర అంబులెన్స్ ద్వారా ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో ఈ నెల 15వ తేదీన అతడు మృతి చెందాడు. మృతుడు సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగిన పురుషుడని, ఇప్పటివరకు అతని గుర్తింపు తెలియలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతుడి కుటుంబ సభ్యులను గుర్తించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

మృతుడిని ఎవరైనా గుర్తిస్తే లేదా అతని కుటుంబ సభ్యుల గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే నార్సింగి పోలీస్‌స్టేషన్ 9490617448 , దర్యాప్తు అధికారి 8555939100 లేదా అత్యవసర సేవల సంఖ్య 112కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. మృతుడి వివరాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసి, అతని కుటుంబ సభ్యులను గుర్తించడంలో సహకరించాలని మీడియా ప్రతినిధులు, ప్రజలను పోలీసులు కోరారు.

## కార్యకర్తలే పార్టీకి వెన్నెముక

**బీజేపీ నేతల పిలుపు కేంద్ర మంత్రి : కిషన్ రెడ్డి**

సికింద్రాబాద్, జూలై 18(వార్త వేదిక సూర్య)



కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ ఎస్‌డీ రోడ్డులోని ఆర్ కన్వెన్షన్‌లో భారతీయ జనతా పార్టీ మహంకాళి--సికింద్రాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కిషన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఎం. రామచంద్ర రావు, చంద్రశేఖర్ రెడ్డి హాజరై పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం, రానున్న కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ ప్రసంగించారు. సమావేశం ప్రారంభంలో జిల్లా ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ, ప్రతినిధుల నమోదు కార్యక్రమం, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దివంగత నాయకులను స్మరిస్తూ సంతాప తీర్మానాన్ని ఆమోదించారు. తదుపరి రాజకీయ తీర్మానం, స్థానిక ప్రజా సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టి, వాటిని పార్టీ నాయకులు బలపరిచారు. రాష్ట్ర, జాతీయ రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మోండా మార్కెట్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి ఆర్యను దీవించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ -- చిన్నారికి ఆశీస్సులు



కూకట్ పల్లి, జూలై 18 (వార్త వేదిక సూర్య) :
శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ప్రజా ఖాతాల కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికెపూడి గాంధీ చిన్నారి ఆర్య తొలి జన్మదిన వేడుకలకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మనవరాలు, ఎన్నారై కుమారుడు సందీప్, కోడలు వినూత్న దంపతుల ముద్దుల కుమార్తె చిరంజీవి ఆర్య మొదటి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చిన్నారి ఆర్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారిని ఆశీర్వదిస్తూ, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా, ఎల్లప్పుడూ చిరునవ్వుతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్నారి కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ఆర్యకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో మాజీ కార్పొరేటర్ రోజా రంగారావు, భాస్కరరావు, సతీష్ రావు, కాంగ్రెస్ నాయకులు ఎన్. చంద్రకాంతరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జై శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు ఆర్. రామచంద్రరావు, డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి, జి. నర్సింగరావు, జి. ప్రసాద్, ఆర్. కార్తీక్ రావు, శ్రీధర్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, పురుషోత్తం, కిషోర్‌తో పాటు కాలనీవాసులు, బంధువులు, మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారి ఆర్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ, తమ కుటుంబ ఆనందాన్ని పంచుకునేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, కాలనీవాసులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తమ మనవరాలు ఆర్యపై అందరూ చూపించిన ప్రేమ, అభిమానాన్ని జీవితాంతం మరువలేమని పేర్కొన్నారు. ఈ వేడుక ఆత్మీయత, ఆనందోత్సాహాల నడుమ వైభవంగా సాగగా, చిన్నారి ఆర్యకు అందరూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె భవిష్యత్తు సుఖసంతోషాలతో, విజయాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.

## కంచర్ల నాయకత్వంలో మెరుపు ధర్నా

నల్గొండ టౌన్ జులై 18 వార్త వేదిక సూర్య



పూర్తయి రెండు నెలలు గడుస్తున్న ప్రారంభించని ఫ్లైఓవర్. ఫ్లైఓవర్ ప్రారంభం కాకపోవడంతో పలు ప్రమాదాలు.. ఒకరి మరణం నాటి కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యంతో.. ఫ్లై ఓవర్ ఏర్పాటు చేయకపోవడంతో మర్రిగూడ బైపాస్, పానగల్ బైపాస్ ల వద్ద అనేక ప్రమాదాలు పదుల సంఖ్యలో మరణాలు. ఎమ్మెల్యేగా కంచర్ల భూపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిక స్పందించిన కేసీఆర్ రెండుచోట్ల బైపాస్ లకు నిధుల మంజూరు. పానగల్ బైపాస్ పూర్తయి ఎప్పుడో ప్రారంభించడం జరిగింది మర్రిగూడ బైపాస్ వద్ద రాజకీయ కారణాలతో పూర్తయిన ఫ్లైఓవర్ను.. ప్రారంభించకపోవడంతో అనేక ప్రమాదాలు స్థానిక ప్రజలు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారి దృష్టికి తేవడంతో.... నిరసన వ్యక్తం చేస్తూ నేడు చర్లపల్లి వద్ద ధర్నా పోలీసుల రంగ ప్రవేశం తో తీవ్ర ఉద్రిక్తత... వందలాదిగా వాహనాలు ట్రాఫిక్ లో కలెక్టర్ వచ్చి సమస్యను పరిష్కరించేంతవరకు తాము ఇక్కడి నుంచి లేచే లేదని భీష్మంచుకున్న కంచర్ల కంచర్లకు మద్దతుగా స్థానిక ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున మొహరింపు. తీవ్ర ఉద్రిక్తల నడుమ .... డీఎస్పీ ఆధ్వర్యంలో కంచర్ల భూపాల్ రెడ్డి గారిని... జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఆర్వో మాలే శరణ్యారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, పలువురు కార్పొరేటర్లు, మండల పార్టీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్లు ముఖ్య నాయకులు అరెస్ట్.. కంచర్ల ను అరెస్టు చేసి మల్లెపల్లి పోలీస్ స్టేషన్ కు తరలింపు...

## ప్రాసిక్యూషన్ సమన్వయం కీలకం

**పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు కానిస్టేబుళ్లతో సమన్వయ సమావేశం ..**




నల్గొండ టౌన్ జులై 18 వార్త వేదిక సూర్య
జిల్లాలో నమోదవుతున్న క్రిమినల్ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా దర్యాప్తు నుంచి కోర్టు విచారణ వరకు ప్రతి దశలో పోలీసు శాఖ--ప్రాసిక్యూషన్ శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు కానిస్టేబుళ్లతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడారు

జిల్లాలో నమోదవుతున్న గ్రాజుగా, రాజ/గా అట్రాసిటీస్, చీటింగ్, హత్య, దోపిడీ వంటి తీవ్రమైన కేసుల్లో దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రతి కేసులో బలమైన సాక్ష్యాధారాలను సేకరించి చట్టపరమైన అన్ని ప్రక్రియలను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. నాణ్యమైన దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, చట్టపరమైన నిబంధనల అమలుతోనే శిక్షల శాతాన్ని పెంచడం సాధ్యమవుతుందని తెలిపారు

సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కోర్టు విచారణల సందర్భంగా ఎదురవుతున్న సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. చార్జ్‌షీట్ల తయారీ, కేసు డైరీలు (జణలు), ఫోరెన్సిక్ నివేదికలు, వైద్య నివేదికలు, సాక్షుల వాంగ్మూలాలు, డిజిటల్ సాక్ష్యాలు తదితర కీలక పత్రాలను పూర్తి స్థాయిలో కోర్టుకు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు

దర్యాప్తు అధికారులు ప్రతి కేసులో అవసరమైన అన్ని ఆధారాలను చట్టబద్ధంగా సేకరించి, ఎలాంటి లోపాలు లేకుండా కేసు డైరీలను సిద్ధం చేయాలని ఎస్పీ ఆదేశించారు. కోర్టు విచారణకు ముందు ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి, గుర్తించిన లోపాలను సకాలంలో సరిదిద్దడం ద్వారా కేసును మరింత బలపరచవచ్చని తెలిపారు

కోర్టులో సాక్ష్యం చెప్పే సాక్షులను ముందుగానే సంప్రదించి, విచారణ తేదీలపై, అవగాహన కల్పించి, నిర్ణీత సమయానికి కోర్టుకు హాజరయ్యేలా చూడటం కోర్టు కానిస్టేబుళ్ల ముఖ్య బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. సాక్షులు గైర్హాజరు కావడం లేదా ఆలస్యంగా హాజరుకావడం వల్ల విచారణలు వాయిదా పడుతున్నాయని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు

అలాగే కేసు విచారణతో పాటు బాధితులకు ప్రభుత్వం ద్వారా అందే పరిహారంపై కూడా అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా పోక్సో (గ్రాజుగా), ఎస్సీ/ఎస్టీ అఘాయిత్యాల నిరోధక చట్టం మరియు ఇతర అర్హత కలిగిన కేసుల్లో నిందితులకు శిక్ష పడిన అనంతరం ప్రభుత్వం నుంచి అందే పరిహారం గురించి బాధితులకు స్పష్టమైన అవగాహనా కల్పిచాలని అన్నారుప్రాసిక్యూషన్ అధికారులు కేసుల్లో గుర్తించిన లోపాలను వెంటనే దర్యాప్తు అధికారులకు తెలియజేసి, వాటిని సకాలంలో సరిదిద్దేలా పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి కేసును బలమైన సాక్ష్యాధారాలతో సమర్థవంతంగా కోర్టులో ప్రవేశపెడితేనే నిందితులకు శిక్షలు విధించబడతాయని, తద్వారా ప్రజల్లో పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ శాఖ, న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు

ఆదివారం
19, జులై 2026
సంపుటి : 2
సంచిక : 60
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERALNEWS
https://epaper.vaarthavedikasurya.com
యాదాద్రి భువనగిరి





## శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన ట్రస్టును ఏర్పాటు

దేవరకొండ జులై 18 (వార్తా వేదిక సూర్య ):



శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన ట్రస్టును ఏర్పాటు చేసే క్రమంలో శనివారం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండారు సుధాకర్( రాము), ప్రధాన కార్యదర్శిగా మారం భాస్కర్ రెడ్డి, కోశాధికారిగా పాంపాటి శ్రీధర్ లను పెద్దలు కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాదు రోడ్డులో గల మల్లెల గట్టు పై శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని స్వర్గీయ దివంగత నేత కుంభం పుల్లారెడ్డి సుజాతమ్మలు నిర్మించారు. ఈ పుణ్యక్షేత్రానికి అర్ధగిరి క్షేత్రంగా నామకరణం చేశారు. తదనంతరం వారి వారసులు కుంభం మనోహర్ రెడ్డి సునీత దంపతులు దేవాలయ శాశ్వత ధర్మకర్తలు ఆలయ అభివృద్ధి కోసం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పెద్దలు కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వారిని కమిటీలో తీసుకోవాలన్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీ ప్రకటిస్తామని నూతనంగా ఎన్నికైన సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవాలయ ట్రస్ట్ అధ్యక్షులు బండారు సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారం భాస్కర్ రెడ్డి, కోశాధికారి పాంపాటి శ్రీధర్ లను ఆలయ శాశ్వత ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డి తో పాటు పలువురు పెద్దలు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అలంపల్లి నరసింహ, మాజీ ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి, నాయిని మాధవరెడ్డి, మారం రవీందర్ రెడ్డి, జాలె నరసింహారెడ్డి, కేసాని లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, ఊట్కూరి వేమన్ రెడ్డి, చెట్లపల్లి శ్రీనివాస్, నూతన గంటి ఈశ్వర్, దాచేపల్లి నరేందర్, తడకమళ్ళ శ్రీనివాస్, దొడ్డి సుధాకర్, ఎలిమినేటి సాయి, ఏరుకొండ రాము, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 18 (వార్త వేదిక సూర్య ):



ఆడపిల్లల విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కొత్త తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని, నిర్మాణం పూర్తయిన అనంతరం విశాలమైన, సౌకర్యవంతమైన తరగతి గదులు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ స్థాపనకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బీఎస్సీ కంప్యూటర్స్‌తో పాటు ఇతర కోర్సుల విద్యార్థులకు కూడా కంప్యూటర్ పరిజ్ఞానం అందేలా చర్యలు తీసుకున్నామని, టాస్క్ సెంటర్ ద్వారా భాషా శిక్షణతో పాటు స్వల్పకాలిక నైపుణ్య కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

రాబోయే పోలీస్ నియామకాలను దృష్టిలో ఉంచుకుని కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించిన ఎమ్మెల్యే, ముఖ్యంగా ఎన్‌సీసీ విద్యార్థులకు మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఫిజికల్ ఫిట్‌నెస్‌తో పాటు జనరల్ నాలెడ్జ్, జనరల్ అవేర్‌నెస్, మెంటల్ ఎబిలిటీ, రీజనింగ్ వంటి అంశాల్లో ప్రతిరోజూ సాధన చేయాలని సూచించారు.

మహిళా విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఎంతోమంది అమ్మాయిలు ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం కలిగిందని ఆయన పేర్కొన్నారు. ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పిస్తే వారు కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి కూడా దోహదపడతారని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి కళాశాల గ్రంథాలయ అభివృద్ధి కోసం తన సొంత నిధుల నుంచి రూ.50 వేల చెక్కును ఎమ్మెల్యే సమక్షంలో అందజేశారు. ప్రతి సంవత్సరం కూడా రూ.50 వేల ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్, కార్పొరేటర్లు ఉమర్ కొత్వాల్, ఫయాజ్, అవేజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్ అలీ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు రమేష్ ముకుందం, మున్సిపల్ కమిషనర్ రామాంజులు రెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగల నెట్‌వర్క్ విజయవంతం

నాగర్ కర్నూల్ జులై 18 ( వార్తా వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో గత కొంతకాలంగా మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఒక భారీ అంతర్-జిల్లా ముఠా గుట్టును నాగర్‌కర్నూల్ మరియు బిజినేపల్లి పోలీసులు ఉమ్మడి ఆపరేషన్‌లో అత్యంత చాకచక్యంగా రట్టు చేశారు. ఈ దాడిలో నిందితుల నుండి మొత్తం 52 విలాసవంతమైన బైకులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పోలీస్ యంత్రాంగం వెల్లడించింది. పోలీసుల కథనం ప్రకారం, జులై 17, 2026 సాయంత్రం 5:00 గంటల సమయంలో నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీ చేస్తుండగా, నెంబర్ ప్లేట్ లేని బైక్‌పై వచ్చిన నిందితులు పోలీసులను చూసి పారిపోతుండగా వెంటాడి పట్టుకున్నారు. వారిని బిజినేపల్లి మండలం మంగనూర్ గ్రామానికి చెందిన జోంగం యాదయ్య (25), చింతకాయల కృష్ణరాజు అలియాస్ శివకుమార్ (22)గా గుర్తించి, వారిపై నాగర్‌కర్నూల్ పీఎస్‌లో క్రైమ్ నెంబర్ 199/2026, యు/ఎస్ 305(ఎ) దీబీూ కింద కేసు నమోదు చేశారు. అదేవిధంగా, బిజినేపల్లి పోలీసులు సాయంత్రం 6:00 గంటల ప్రాంతంలో జరిపిన తనిఖీల్లో పిట్టల చరణ్ కుమార్ అలియాస్ శరత్ (23) పట్టుబడగా, అతనిపై క్రైమ్ నెంబర్ 34/2026, యు/ఎస్ 303(2) దీబీూ కింద కేసు నమోదు చేశారు. ఈ ముఠాకు ప్రధాన సూత్రధారి అయిన ఉడుగులకుంట తండాకు చెందిన సంతోష్ నాయక్ (30) ప్రస్తుతం మహబూబ్‌నగర్ జైలులో ఒక గంజాయి కేసులో శిక్ష అనుభవిస్తున్నట్లు విచారణలో తేలింది.

# పూర్తయిన ఫ్లైఓవర్‌ను రాజకీయ కారణాలతో ప్రారంభించనీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ జులై 18 (వార్తా వేదిక సూర్య ):-



మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని దేవరకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు

ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని కంచర్ల భూపాల్ రెడ్డికి సంఘీభావం తెలిపారు. ఆయనతో పాటు దేవరకొండ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచులు, పట్టణ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, పూర్తయిన మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్‌ను రాజకీయ కారణాలతో ప్రారంభించడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఫ్లైఓవర్ ప్రారంభం ఆలస్యం కావడంతో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే ఒకరు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పానగల్ బైపాస్, మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్ల నిర్మాణాలకు రూ.50 కోట్లు మంజూరు చేసి, పనులను సుమారు 90 శాతం వరకు పూర్తి చేశామని తెలిపారు. ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారుఅలాగే దేవరకొండ--డిండి రోడ్డు నుంచి మైనంపల్లి వరకు రహదారి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7 కోట్లు మంజూరు చేసిందని, అనంతరం నల్గొండలో మాజీ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి మీనాక్షి సెంటర్‌లో అదే పనులకు శంకుస్థాపన చేశారని, ఇప్పటికీ రోడ్డు పనులు పూర్తికాలేదని విమర్శించారు బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులకే శంకుస్థాపనలు చేయడం తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఎలాంటి అభివృద్ధి పనులను మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు

మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్‌ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి, ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు

# నర్సింగ్ ఆఫీసర్‌గా పేదింటి బిడ్డ అంకురి అశ్విని



దేవరకొండ జులై 18 (వార్తా వేదిక సూర్య ):-

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద విద్యార్థులను ఆదుకుని, వారి ఉన్నత చదువులకు భరోసా కల్పించడమే ధ్యేయంగా చంద్రన్న ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని ఆ ఫౌండేషన్ చైర్మన్ హనుమంతు వెంకటేష్ గౌడ్ అన్నారు. చంద్రన్న ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో ఉన్నత చదువులు పూర్తి చేసి, ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించిన పేదింటి బిడ్డ అంకురి అశ్వినిని ఫౌండేషన్ ప్రతినిధులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రన్న పౌండేషన్ చైర్మన్ హనుమంతు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. అంకురి అశ్విని ఉన్నత చదువుల కోసం చంద్రన్న ఫౌండేషన్ ఆర్థిక సహాయం చేసిందని అలాగే పేదింటి బిడ్డ అంకూరి అశ్విని వివాహానికి 75, 000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు గుర్తుచేశారు. ఆ సాయాన్ని సద్వినియోగం చేసుకుని, పట్టుదలతో చదివి ఈ రోజు నర్సింగ్ ఆఫీసర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. శ్రమించే తత్వం, చదువుకోవాలనే కసి ఉంటే పేదరికం అడ్డుకాదని అశ్విని నిరూపించిందని ఆయన కొనియాడారు.

?అనంతరం నర్సింగ్ ఆఫీసర్‌గా నియమితురాలైన అంకురి అశ్విని ని చంద్రన్న ఫౌండేషన్ చైర్మన్ హనుమంతు వెంకటేష్ గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించి, మెమెంటో అందజేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అశ్విని మాట్లాడుతూ... నా యొక్క ఉన్నత చదువులకు, వివాహానికి ఆర్థికంగా సహకరించిన చంద్రన్న ఫౌండేషన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్లగొండ బ్యూరో, జులై 18 (వార్తా వేదిక సూర్య )



ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఆయన ఉదయాదిత్య భవన్లో రెవెన్యూ అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఆయా మండలాల వారిగా తాగునీరు, వ్యవసాయం, తదితర అంశాలపై మండల స్థాయి అధికారులు విపత్తు నిర్వహణ కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని చెప్పారు. ప్రజలు,పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, అవసరమైతే తాగునీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.సమస్యల పరిష్కారం లో ఎప్పటికప్పుడు స్థానిక ప్రజలు, మీడియా ప్రజాప్రతినిధులతో చర్చిస్తూ విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, ఆర్డీవోలు ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై మాట్లాడుతూ.. రానున్న ఒకటి, రెండు రోజుల్లో 90% మ్యాపింగ్ పూర్తి చేయాలని, చివరి వరకు వేచి చూడకుండా మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు.ఈ నెలాఖరునాటికి భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని, జూన్ 15 వరకు ఉన్న అన్ని దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను గుర్తించడం పూర్తిచేయాలని, ఇంకా ఎంపిక పూర్తి చేయనిచోట తహసిల్దారులు లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తిచేయాలని చెప్పారు. అలాగే లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయిన చోట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడతలో భాగంగా గ్రామాల వారిగా గజిటెడ్ అధికారి చే జాబితాను పరిశీలించి పంపించాలని, ఎంపీడీవోల ద్వారా జాబితాను తీసుకొని ఏ సర్వే నంబర్లలో మంజూరు చేసే ఇండ్ల స్థలాలు ఉన్నాయో పరిశీలించి పంపాలని చెప్పారు. అది పట్టానా, లేదా అనే అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు, రెసిడెన్షియల్, బర్త్ సర్టిఫికేట్, కులం ధ్రువపత్రాలను ఇచ్చేందుకు నిర్ణయించడం జరిగిందని, ఈ విషయంపై మండల తహసిల్దారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధ్రువ పత్రాలు జారీ చేయాలన్నారు. ఎస్ సి, ఎస్ టి కమిషన్ కేసులు, లోకాయుక్త కేసులు, హెచ్ఆర్సీ కేసులు,కోర్టు కేసులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. వివిధ ప్రభుత్వ సంస్థలకు భూమి కేటాయింపు పై కూడా తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వవద్దని, ఎన్నికల మాదిరిగానే రీ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ రాష్ట్ర శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్ పాషా,ఆర్డీవోలు వై.అశోకంరెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి దేవరాజ్, తదితరులు హాజరయ్యారు.

# హైకోర్టు అనుమతి ఉంటే ఎందుకు అడ్డుకుంటున్నారు?





## ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్సీ

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 18 (వార్త వేదిక సూర్య ):

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు వెళ్తున్న తన కాన్వాయిని పోలీసులు అడ్డుకోవడంపై మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు సభ నిర్వహణకు అనుమతి ఇచ్చినప్పటికీ పోలీసులు తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రం నుంచి సుమారు 400 వాహనాలతో భారీ కాన్వాయిగా సభకు బయలుదేరిన నవీన్ కుమార్ రెడ్డి బృందాన్ని ఔటర్ గోల్కొండ సమీపంలో పోలీసులు నిలిపివేశారు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. అనంతరం నవీన్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

హైకోర్టు అనుమతి ఉన్న సభను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో తమను అడ్డుకుంటోందని నవీన్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.

పోలీసులతో చర్చల అనంతరం తాను సరూర్‌నగర్‌లో జరుగుతున్న యువ సంగ్రామ సదస్సుకు బయలుదేరినట్లు ఆయన మీడియాకు తెలిపారు. అయినప్పటికీ కొందరు పోలీసులు తన వాహనాన్ని వెంబడిస్తున్నారని ఆరోపిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు.ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేస్తామని స్పష్టం చేసిన నవీన్ కుమార్ రెడ్డి, యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వాగ్దానాన్ని అమలు చేయలేదని విమర్శించారు. ఆ హామీల అమలుపై ప్రశ్నించేందుకే బీఆర్ఎస్ ఈ సదస్సును నిర్వహిస్తోందన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు ప్రజాప్రతినిధులను నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్న ఆయన, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా సంచరించే హక్కు కల్పించిందని గుర్తు చేశారు. ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మండిపడ్డారు..



## మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

దేవరకొండ జులై 18 (వార్త వేదిక సూర్య):-

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలం పోలేపల్లి స్టేజ్ వద్ద సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రామావత్ మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి కేతవత్ శంకర్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్ జరుపుల లోక్య నాయక్ పోల్లేపల్లి సర్పంచ్లు నోముల శ్రీను హరిలాల్ సతనారి బాలవది రమేష్ శోభన్ రమణయ్య మహేష్ విజయ్ మన్న చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన నాయకులు పాల్గొని గుంటకండ్ల జగదీష్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది

## భువనగిరి ఎంపీ చామల ను మర్యాద పూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ బ్యూరో, జులై 18 (వార్తా వేదిక సూర్య )



భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో శాలిగౌరారం మండల కాంగ్రెస్ నాయకులు భూపతి వెంకన్న ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వల్లాల మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు భూపతి వెంకన్న తనకు పిఎసిఎస్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని ఎంపీ ని కోరారు. సానుకూలంగా వ్యక్తం చేసిన ఎంపీ చామల ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాయకులందరూ కార్యకర్తలతో సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మాదగోని అంజయ్య,దండెంపల్లి రామనరసయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల నరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్ యాదవ్,మండల అధికార ప్రతినిధి బోడ విజయ్,మండల సహాయ కార్యదర్శి నిమ్మల క్రిష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోడ దానయ్య,పడాల రమేష్,మండల నాయకులు పుల్లూరి దేవేందర్,గరిగంటి శంకర్,పరుశరాములు,లింగాల శేఖర్,పుట్ట మహేష్,మిర్యాల భాస్కర్,వెంకన్న,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి అందెశ్రీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

మహబూబ్‌నగర్, జులై 18 (వార్తవేదిక సూర్య ):

ప్రముఖ ప్రజాకవి, తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అందెశ్రీ జయంతి సందర్భంగా జిల్లాలో పలువురు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి రిపోర్టర్ కద్మాన్ కాల్వ శేఖర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో తన అద్భుతమైన కలంతో ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి, ఉద్యమానికి సాహిత్య రూపంలో విశేష బలాన్ని చేకూర్చిన మహోన్నత కవిగా అందెశ్రీ చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గేయం తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపు పొందడం ఆయన సాహిత్య ప్రతిభకు నిదర్శనమని శేఖర్ పేర్కొన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల ఆత్మగౌరవాన్ని తన కవిత్వంలో ప్రతిబింబింపజేసి ప్రత్యేక గుర్తింపు పొందిన కవిగా ఆయనను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో అందెశ్రీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, భావితరాలకు ఆయన రచనలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన సాహితీ వారసత్వాన్ని, తెలంగాణ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.


## దిగ్విజయం గా రెండవ మోటారు డ్రై రన్

కొల్లాపూర్ జులై 18( వార్తా వేదిక సూర్య ) :

కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామం దగ్గర నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో మొదటి మోటారు ను విజయ వంతము గా డై రన్ చేసిన ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, శుక్రవారం రోజు రాత్రి రెండవ మోటర్ ను దిగ్విజయం గా డై రన్ చేశారు. ఒకటి రెండు మోటార్లు దిగ్విజయం గా డై రన్ చేసిన అధికారులు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో మిగిలిన మూడు నాలుగు మోటర్లను కూడా దిగ్విజయం గా డై రన్ చేయడానికి దిగునీకృత ఉత్సాహం తో కృషి చేస్తున్నారు.

## జగన్నాథ రథయాత్రలో ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో జులై 18 ( వార్త వేదిక సూర్య )



జగన్నాథ స్వామి దివ్య ఆశీస్సులతో మన జగదాలయం (జగిత్యాల) అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, రైతుల పొలాలు సస్యశ్యామలంగా పాడి పంటలతో కళకళలాడాలని, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని హృదయపూర్వకంగా ప్రార్థించాము ధర్మం, భక్తి, ఐక్య మత్యానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర రథయాత్ర ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌభాగ్యం, సుభిక్షాన్ని నింపాలని జగన్నాథ స్వామిని మనసారా వేడుకుంటున్నాము

ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,5వ వార్డ్ కౌన్సిలర్ వేముల శ్రీనివాస్,42వ వార్డు కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత,మ్యాదరి అశోక్, సిరిపురం శ్రీనివాస్,ఆముద రాజు,వీరబత్తిని అనిల్ కుమార్,కొండ్ర రవితేజ,సింగం పద్మ,చెన్నది మధురిమ,నిఖిల్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 60
ఆదివారం
19, జూలై 2026



## కిష్టాపూర్ తండాలో తల్లిదండ్రుల సమావేశం

**వనపర్తి జులై 18 ( వార్తా వేదిక సూర్య ) :**
పానగల్ మండలం కిష్టాపూర్ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల ప్రగతి, నమోదు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు సిరాజుద్దీన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శిక్షల శాతం పెంచాలి: ఎస్పీ

**వనపర్తి జులై 18( వార్తా వేదిక సూర్య ) :**



ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేలా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునీతరెడ్డి సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లతో సమావేశం నిర్వహిం చారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరిం చడం, కోర్టు కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సాయం

### బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో,జులై 18 (వార్త వేదిక సూర్య ):**
రాజాపూర్ మండలం కొర్ర తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బదిలీ తండాకు చెందిన సబావత్ నరేష్ (30) అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కొర్ర తండా సర్పంచ్ కొర్ర జ్యోతి హథీరాం నాయక్, మాజీ సర్పంచ్ కొర్ర హన్యా నాయక్, ఉప సర్పంచ్ చందర్ నాయక్, కిషన్ నాయక్, రవి, సూర్య నాయక్, తర్య నాయక్, జెమ్లా నాయక్, తండా వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు

**మహబూబ్ నగర్ జులై 18 ( వార్తా వేదిక సూర్య ) :**
మహబూబ్ నగర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇమ్రాన్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి,సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఇమ్రాన్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కొటకదిర సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, జమీర్, శాంతయ్య, ఎండి కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐ స్టోర్‌ను తనిఖీ చేసిన ఎస్పీ..

**మహబూబ్‌నగర్, జూలై 18 (వార్త వేదిక సూర్య):**
జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) స్టోర్‌ను జిల్లా ఎస్పీ డి. జానకి శనివారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి అవసరమైన యూనిఫాంలు, బూట్లు, బెల్టులు, క్యాపులు, రెయిన్‌కోట్లు, బ్యాడ్జీలు తదితర కిట్ సామగ్రి నిల్వలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టోర్‌లోని రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, జారీ--స్వీకరణ వివరాలు, వస్తువుల నిర్వహణ విధానాన్ని పరిశీలించి, స్టాక్ నిర్వహణలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని అధికారులకు సూచించారు. వినియోగానికి పనికిరాని సామగ్రిని నిబంధనల ప్రకారం తొలగించి, అవసరమైన వస్తువులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి ఎలాంటి కొరత లేకుండా అందించడం ద్వారా వారి పనితీరు మరింత సమర్థవంతంగా ఉంటుందని ఎస్పీ డి. జానకి పేర్కొన్నారు.ఈ తనిఖీలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కృష్ణయ్య, నగేష్, ఆర్ఎస్ఐ సత్యం, స్టోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## యన్మన్‌గండ్ల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీడీఎస్‌డబ్ల్యూఓ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 18 (వార్త వేదిక సూర్య ):**




వార్తా వేదిక సూర్య లో వెలువడిన శిథిలావస్థలో ఎస్సీ బాలురా హాస్టల్ అనే వార్త కథనానికి జిల్లా దళిత అభివృద్ధి శాఖ ప్రత్యేక అధికారి (డి డి ఎస్ డబ్ల్యూ ఓ ) సునీత నవాబుపేట ఎంపీడీఓ జయరాం నాయక్ తో కలిసి శుక్రవారం యన్మన్‌గండ్ల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, హాస్టల్ పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, భోజన నాణ్యత, తాగునీటి సదుపాయం, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. హాస్టల్ రికార్డులను తనిఖీ చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడిన సునీత వారి సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లో పరిశుభ్రతతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం, చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి



విద్యా నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్

**నాగర్ కర్నూల్ జులై 19 ( వార్తా వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేలా విద్యా ప్రగతిని మరియు విద్యా నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పేర్కొన్నారు విద్యార్థుల నమోదు, విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనం, కేజీబీవీల నిర్వహణ, మౌలిక వసతులపై విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్షప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడం, విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగుపరచడం, విద్యా నాణ్యతను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం ప్రతి విద్యాశాఖ అధికారి, ప్రతి ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే ముందుగా విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని, తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు (ఎంఈఓలు), స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ప్రత్యేక అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ విద్యార్థుల నమోదు, ప్రీ-ప్రైమరీ ప్రవేశాలు, ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నాణ్యత, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు,పాఠశాలల అదనపు తరగతి గదుల నిర్మాణాలు, మధ్యాహ్న భోజన పథకం, కేజీబీవీల నిర్వహణ, పాఠశాలల్లో మౌలిక వసతులు తదితర అంశాలపై పాఠశాలల వారీగా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ కారణాలు చెప్పడం కాదు... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేలా విద్యా ప్రగతిని చూడండి. ప్రతి విద్యార్థి ఎంత నేర్చుకుంటున్నాడు, ఎంత అభివృద్ధి చెందుతున్నాడు, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు ఎంత నమ్మకం పెరుగుతోంది అనేదే మన పనితీరుకు కొలమానం కావాలి అని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపులో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించారని కలెక్టర్ అభినందించారు. జిల్లాలో విద్యార్థుల నమోదు పెరగడానికి కృషి చేసిన ప్రతి ఉపాధ్యాయుడికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, నూరుద్దీన్, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, విద్యాశాఖ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ జులై 18 ( వార్తా వేదిక సూర్య ) :**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి చాంబర్‌లో అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో వేగవంతంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని గ్రామాభివృద్ధిలో శాఖల సమన్వయం కీలకం పనుల్లో జాప్యానికి తావు లేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటుచేసుకోకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



మాట్లాడుతూ,...... రాష్ట్ర ప్రభుత్వం కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, గృహ నిర్మాణాలు, రహదారులు, పారిశుద్ధ్యం, పచ్చదనం వంటి అనేక రంగాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఈవో సీఈవో గోపాల్ నాయక్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాల అభ్యున్నతికి కృషి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ జులై 18 ( వార్తా వేదిక సూర్య ) :**
మహబూబ్ నగర్ జిల్లాలోని కోయిల్‌కొండ ఎక్స్ రోడ్ వద్ద మున్సిపల్ నిధులు రూ.6.12 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక సదుపాయాలతో కూడిన మాడ్రన్ స్లాటర్ హౌస్ (జంతు వధశాల)ను ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు పట్టణంలో సంవత్సరాలుగా స్లాటర్ హౌస్ లేకపోవడంతో ఈ వృత్తిలో నిమగ్నమైన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, స్థానికంగా స్లాటరింగ్ చేసే కార్మికులతో చర్చించి, వారి అవసరాలకు అనుగుణంగా డిజైన్ రూపొందించి ఈ మాడ్రన్ స్లాటర్ హౌస్ నిర్మించామని తెలిపారు. కార్మికులకు సౌకర్యవంతంగా పని చేయడానికి అవసరమైన అన్ని వసతులను కల్పించినట్లు ఆయన చెప్పారు. ఇందులో పార్కింగ్ సదుపాయం, వెటర్నరీ డాక్టర్ సేవలు, విశ్రాంతి గదులు, నిరంతర నీటి సరఫరా వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, వ్యర్థాల నిర్వహణ కోసం ప్రత్యేక సంప్ (వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ఏర్పాటు చేసి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ ద్వారా ప్రధాన లైన్‌కు అనుసంధానం చేసినట్లు వివరించారు.

ఈ స్లాటర్ హౌస్ ప్రారంభంతో పట్టణంలోని ఆరెకటిక , ఖురేషీ, వృత్తిదారులు మరియు ఇతరులకు దీర్ఘకాలంగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇకపై నగరానికి



చేరువలో ఉన్న మండలాల నుంచి కూడా నేరుగా ఇక్కడికి జంతువులను తీసుకురావడం సులభమవుతుందని తెలిపారు. ఈ జంతు వధశాల నిర్మాణంలో మధ్యలో వచ్చిన ఇబ్బందులను అధిగమించి, అవసరమైన అదనపు నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ సదుపాయాన్ని సంబంధిత వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పి. వెంకటేష్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , కార్పొరేటర్లు ఉమర్ కొత్వాల్, ఫయాజ్, ఫకృద్దీన్, శ్రీలేఖ, రమేష్, ఖమర్, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, మున్సిపల్ కమిషనర్ రామాంజులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడిగా పుట్టపాగ వెంకటస్వామి ఎన్నిక




**నాగర్ కర్నూల్ జులై 18 ( వార్తా వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ నూతన కార్యవర్గం అధ్యక్షుడు గా పుట్టపాగ వెంకటస్వామి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సొసైటీ ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి,యం.సందీప్ ల ఆధ్వర్యంలో సింగిల్ విండో సమావేశ భవనంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.11 మంది డైరెక్టర్లకు గాను ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కాగా అధ్యక్షుడిగా పుట్టపాగ వెంకటస్వామి, ఉపాధ్యక్షుడిగా మునగాల చంద్రశేఖర రావు, ప్రధాన కార్యదర్శిగా కందికొండ మోహన్, ట్రెజరర్ గా సురేష్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా కేవిస్ సురేష్, ఖానాపురం ప్రదీప్, రాజేష్ కుమార్ గౌడ్, గబ్బి సత్యనారాయణ,మహమ్మద్ దర్వేష్, కొండ కింది మాధవరెడ్డి, తిప్పర్తి విజయ్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 25 మంది సొసైటీ సభ్యులకు గాను 20 మంది ఈ ఎన్నికలలో హాజరయ్యారు.జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

ఘన సన్మానం నూతనంగా ఎన్నికైన నాగర్ కర్నూల్ వర్కింగ్ జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు పుట్టపాక వెంకటస్వామి తోపాటు నూతన కార్యవర్గ సభ్యులను తాజా మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అహ్మదుల్లా ఖాన్ ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం మాజీ అధ్యక్షుడు అహ్మదుల్లా ఖాన్ , గత సొసైటీ సేవలను సొసైటీ సభ్యులు కొనియాడారు. ప్రధానంగా సొసైటీకి స్థలాన్ని సాధించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను 80% పూర్తి చేయడం జరిగిందని, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా 15 సంవత్సరాలు సేవలు అందించిన అహ్మదుల్లా ఖాన్, ప్రధాన కార్యదర్శి దినకర్ రావు, జెమిని సురేష్, సురేష్ రావు, సొసైటీ సభ్యులను, జెర్నలిస్టుల సంక్షేమం కోసం సీనియర్ జర్నలిస్టుల సహకారం పై ప్రత్యేకంగా అభినందిస్తూ వారినీ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళుతూ వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు సాధించే విధంగా కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు వెంకటస్వామి పేర్కొన్నారు.

## మహిళా రైతులకు ఫార్మ్ పాండ్ పనులపై అవగాహన..

**మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 18 (వార్తా వేదిక సూర్య):**
నవాబ్‌పేట మండలంలో శనివారం ఎం ఎం ఎస్ లో నిర్వహించిన గ్రామ సంఘాల (వి వో ) కార్యవర్గ సభ్యుల, ఎంపీడీఓ జయరాం నాయక్ సమావేశంలో వీబీ జి ఆర్ ఏ ఎం జి పథకం కింద మహిళా రైతులు చేపడుతున్న ఫార్మ్ పాండ్ (పొలం గుంట) పనులపై సమగ్ర అవగాహన కల్పించారు. సమావేశంలో పథకం అమలు విధానం, పనుల నిర్వహణ, నాణ్యత ప్రమాణాలు, మహిళా రైతులకు అందే ప్రయోజనాలపై సభ్యులకు వివరించారు. పనులను నిర్దేశిత మార్గదర్శకాల మేరకు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే పనుల అమలులో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారాలపై సభ్యులతో చర్చించారు.



మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్



## వార్డ్ సభ్యురాలు లతశ్రీ ఆధ్వర్యంలో వీధి రోడ్ల వెడల్పు

**జగిత్యాల బ్యూరో 18 ( వార్త వేదిక సూర్య )**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రలోని 11వ వార్డ్ సభ్యురాలు చుక్క లతశ్రీ - గంగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వీధి రోడ్ల వెడల్పు కార్యక్రమం చేపట్టారు. పడమటి వాడలోని 11వ వార్డ్ ప్రజలతో మాట్లాడి భవిష్యత్ లో ఇరుకైన రోడ్ల వల్ల, మురికి కాలువలు లేని వీధుల వల్ల కలిగే నష్టాలను వివరించి ఆ వీధి ప్రజలను చైతన్య పరిచారు. వీధిలోని బొద్దుల నరహరి, కస్తూరి మల్లేష్, రెబ్బ భీమక్క, ఆది భీమన్న, చల్ల తిరుపతి, చల్ల రాజమల్లు, చల్ల మహేష్ లు వారి యొక్క సొంత భూముల నుండి రోడ్డు వెడల్పుకు కావలసినంత స్థలం నిస్వార్థంతో బహుకరించారు. అంతే కాకుండా వారి సొంత ఖర్చులతోనే రోడ్డు ఎత్తు లేపడానికి ట్రాక్టర్లతో మొరం కూడా పోయిస్తున్నారు. దీనిని ఆదర్శంగా తీసుకొని బుగ్గారం గ్రామంలోని అన్ని వీధుల ప్రజలు రోడ్ల వెడల్పు, డ్రైనేజీ ల నిర్మాణం కోసం స్థలం అందజేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ సర్పంచ్, ఎంపీవో, కార్యదర్శి, విడిసి ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు కోరారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ - రాజయ్య, ఎంపీవో బింగి సురేష్, పంచాయతీ కార్యదర్శి అక్బర్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులైన బుగ్గారం విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగ శ్రీనివాస్, వార్డ్ ప్రముఖులు గంజి జగన్, బక్కశెట్టి రామన్న, చల్ల శ్రీనివాస్, చల్ల లక్ష్మణ్, చుక్క మల్లయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ జాబితాలో ఉన్న భూమిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించొద్దు

**నాగర్ కర్నూల్ జులై 18 ( వార్తా వేదిక సూర్య ) :**



నాగర్ కర్నూల్ జిల్లాలోని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ అధ్యక్షతన దేవకీ ఫంక్షన్ హాల్ లో అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, బిఎస్పీ ఉమ్మడి జిల్లా జోన్ ఇంచార్జ్ బీసమోళ్ళ యోసేపు, బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గూట విజయ్, డిబిఅర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి రవి,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూరి మధు, యంఎచ్ ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు నిజాం, బిఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ సి.కళ్యాణ్ లు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పట్టణంలో సర్వే.నెం.367 భూమి ప్రభుత్వ భూమి అనీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు నాగయ్య, బిఎస్పీ జిల్లా నాయకులు శాయిన్ పేట్ రాములు, అచ్చంపేట్ ఇంచార్జ్ కృపానందం, నాయకులు బరిగేల శ్రీను, జన్ను ఆంజనేయులు, ఆలేటి శివ,కాకునూరి మధు బిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో వైభవంగా పూరీ జగన్నాథ రథయాత్ర..

### జయజయధ్వానాలతో మార్మోగిన జడ్చర్ల పట్టణం..

**మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 18 (వార్త వేదిక సూర్య ):**
జడ్చర్ల పట్టణంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూరీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో భాగంగా శ్రీ జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రాదేవి దివ్య రథాలపై కొలువై భక్తులకు దర్శనమిచ్చారు.

జగన్నాథ స్వామి రథంపై కొలువై పురవీధుల్లో విహరించగా భక్తులు "జై జగన్నాథ్" నినాదాలు చేస్తూ రథాలను లాగి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. జడ్చర్లతో పాటు పరిసర గ్రామాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి రథయాత్రలో పాల్గొన్నారు. భక్తుల జయజయధ్వానాలతో పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.రథయాత్ర సందర్భంగా "హరే రామ హరే రామ రామ రామ హరే హరే... హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే..." నామస్మరణతో జడ్చర్ల పురవీధులు మారుమోగాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రథయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భక్తులకు తాగునీరు, రవాణా, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా స్థానిక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నగరవ్యాప్తంగా సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు సిబ్బందిని విస్తృతంగా మోహరించారు. శాంతిభద్రతల ఏర్పాట్లను సీఐ కమలాకర్ నిరంతరం పర్యవేక్షించారు. భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహం, జయజయధ్వానాల నడుమ సాగిన జగన్నాథ రథయాత్ర జడ్చర్ల పట్టణంలో కనులపండువగా నిలిచి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## రిషి మెడికల్ అకాడమీ ఘన విజయం

### విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం....

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 18 (వార్త వేదిక సూర్య ):**
ఇటీవల విడుదలైన నీట్ --2026 ఫలితాల్లో రిషి మెడికల్ అకాడమీ ఒకే క్యాంపస్ నుంచి 125కు పైగా మెడికల్ సీట్లు సాధించి రాష్ట్ర విద్యారంగంలో సరికొత్త చరిత్ర సృష్టించడంపై ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇది కేవలం ఒక విద్యాసంస్థ విజయం మాత్రమే కాకుండా యావత్తు మహబూబ్‌నగర్ జిల్లా గర్వించదగ్గ చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. ఒకప్పుడు ఉన్నత విద్య కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితిని మార్చి, ఉమ్మడి జిల్లా విద్యార్థులకు సొంత జిల్లాలోనే నాణ్యమైన విద్యతో పాటు నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ అందించడం రిషి విద్యాసంస్థల విశిష్ట సేవ అని కొనియాడారు. గత దశాబ్ద కాలంగా కార్పొరేట్ విద్యా వలసలను గణనీయంగా తగ్గిస్తూ, 1000కు పైగా మెడికల్ సీట్లు సాధింపజేసి వేలాది మంది విద్యార్థుల వైద్య విద్యా కలలను సాకారం చేసిన రిషి విద్యాసంస్థల చైర్‌పర్సన్ చంద్రకళ, డైరెక్టర్ వెంకటయ్య లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. విద్యా నాణ్యత, క్రమశిక్షణ, అత్యుత్తమ బోధన, ఫలితాల సాధనలో రిషి సంస్థలు చూపుతున్న అంకితభావం మహబూబ్‌నగర్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందని ప్రశంసించారు.

# వెల్లంకిలో నూతనంగా నిర్మించిన పల్లె దావకానను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

**- గ్రామంలో మద్యపానం నిషేధించాలి**

**- సిపిఎం**

**రామన్నపేట జూలై 18 (వార్తా వేదిక సూర్య)** వెల్లంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవఖానను పూర్తి చేసి ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ సర్పంచ్ కూరెళ్ళ నర్సింహా చారి డిమాండ్ చేశారు. సిపిఎం వెల్లంకి గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిశీలించి, అనంతరం నూతనంగా నిర్మాణం చేసి ప్రారంబానికి నోచుకోని పల్లె దవాఖానను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ నూతన పల్లె దావఖాన పూర్తి అయినా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం లేదని అన్నారు. ఆకతాయిలు కిటికీల అద్దాలు, తలుపులు ధ్వంసం చేసి మద్యం సేవించి సీసాలు పగలగొడుతున్నారని అన్నారు.దావఖానకు దారిని తీసి, ప్రారంభించి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డాక్టర్ రెగ్యులర్ గా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.

గ్రామంలో పూర్తి మద్యపానా నిషేధం అమలు చేయాలని గ్రామ సర్పంచ్ కు వినతివెల్లంకి గ్రామంలో మధ్యానికి బానిసలయ్యి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆరోగ్యాలు చెడిపోయి అనేక కుటుంబాలు రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడిందని కావున మద్యపాన నిషేధం విధిస్తూ గ్రామ పంచాయతీలో తీర్మానం చేయాలని గ్రామ సర్పంచ్ ఏడెం రాధ కు సిపిఎం పార్టీగా వినతి



పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు ఆవనగంటి నగేష్,మాజీ ఎంపీటీసీ లు బర్లబాబు రావు,ఎర్రోళ్ల లక్ష్మమ్మనర్సింహా, వార్డు సభ్యులు కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల వినీత, ఆవనగంటి వెంకటమ్మ, నాయకులు సీనియర్ నాయకులు ఆవనగంటి స్వామి, కర్రే సంతోష్, చెన్ను స్వామి, బిక్షం తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా ఐఐటీ హైదరాబాద్ 15వ స్నాతకోత్సవం

**- 1,398 మంది విద్యార్థులకు పట్టాలు**

**- ముఖ్యఅతిథిగా డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం**






**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య జూలై 18:** భారతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఐఐటీ) హైదరాబాద్ 15వ స్నాతకోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించింది. సంస్థ చరిత్రలోనే తొలిసారిగా అత్యధికంగా 1,398 మంది విద్యార్థులు పట్టభద్రులుగా నిలిచి డిగ్రీలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి పద్మవిభూషణ్ డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రీయ విజ్ఞానాన్ని భారతీ య శాశ్వత జ్ఞానంతో మేళవి ంచి సమాజానికి సేవ చేయాలని పట్టభద్రులకు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్మన్ డాక్టర్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి పట్టాలను ప్రదానం చేయగా, డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి వార్షిక నివేదికను సమర్పించారు. ఈ ఏడాది 489 మంది బి.టెక్, 527 మంది ఎం.టెక్, 192 మంది పీహెచ్‌డీ, 111 మంది ఎంఎస్సీతో పాటు ఇతర కోర్సులకు చెందిన విద్యార్థులు పట్టాలు అందుకున్నారు. విద్యా ప్రతిభకు గుర్తింపుగా 5 స్వర్ణ పతకాలు, 44 రజత పతకాలు ప్రదానం చేశారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన బొంతు మణి హేమంత్ రెడ్డి భారత రాష్ట్రపతి స్వర్ణ పతకాన్ని అందుకోగా, ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇన్‌స్టిట్యూట్ స్వర్ణ పతకాలు అందజేశారు. ఈ స్నాతకోత్సవంలో ఐసీ డిజైన్ అండ్ టెక్నాలజీ బి.టెక్ తొలి బ్యాచ్, అలాగే ఐఐటీ హైదరాబాద్--డీకిన్ విశ్వవిద్యాలయం సంయుక్త డాక్టరల్ కార్యక్రమం తొలి బ్యాచ్ విద్యార్థులు పట్టాలు అందుకోవడం విశేషంగా నిలిచింది. అదేవిధంగా క్రిటికల్ మినరల్స్, డిఫెన్స్ టెక్నాలజీ, ఫోటోనిక్స్, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు (ూ×) వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో కొత్త విద్యా కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ తన అధికారిక సంస్కృత నినాదం (నవోన్మేషేణ దేశ నిర్మాణమ్)ను ఆవిష్కరించింది. దీని అర్థం "నవోన్నత ఆవిష్కరణల ద్వారా దేశ నిర్మాణం". ప్రపంచ స్థాయి పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలతో దేశాభివృద్ధికి తోడ్పడే భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఐఐటీ హైదరాబాద్ ముందుకు సాగుతోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# గ్రామీణ ఉపాధి హామీ.పథకాన్ని నీరు గారుస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్**




**మోత్కూరు, జూలై 18.( వార్త వేదిక సూర్య):** కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 12 ఏళ్లు దాటిన బీజేపీ ప్రభుత్వం పేదలపై ఇంకా కుటిలా రాజకీయాలు చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాహంగీర్ అన్నారు.శనివారం మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దివంగత మోత్కూర్ ప్రకాశం శర్మ 10 వర్ధంతిని జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాహంగీర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం వి.బి.జీ రాంజీ అనే నూతన చట్టాన్ని తీసుకొచ్చి దేశవ్యాప్తంగా నిరుపేద ప్రజలను అనేక ఇబ్బందులకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదే విధంగా ఈ ప్రాంత కమ్యూనిస్టు బిడ్డగా ప్రకాశం శర్మ ఒక నిరంబర నాయకుడుగా పేద ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వర్తించారని గుర్తు చేశారు. పేదల పక్షాన నిరంతరం కృషి చేసిన ప్రకాశం శర్మ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ,, పైళ్ల యాదిరెడ్డి, నాగిరెడ్డి, వర్ణం బట్ల శ్రీనివాసరావు గుండాల, ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు మండలాల కార్యదర్శులు మద్దెపురం రాజు మండల వేముల బిక్షం, మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, 5వ,వార్డు కౌన్సిలర్ మొగుళ్ల అనురాధ పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**మోత్కూరు, జూలై 17 (వార్త వేదిక సూర్య):** ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా 3వ మహాసభ 2వ రోజైన శనివారం మోత్కూరులో ప్రశాంతంగా ముగిశాయి. ఈ మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎం.డీ ఇమ్రాన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గౌరవంతల శ్రీనివాస్,(భువనగిరి) జిల్లా అధ్యక్షులుగా పల్లె శ్రీనివాస్,(ఆలేరు) ఉపాధ్యక్షులు జంగ నర్సయ్య (మోత్కూరు) జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాపగళ్ల శంకరయ్య (చౌటుప్పల్) సహాయ కార్యదర్శి పురుగుల రవి (మోత్కూరు) కోశాధికారి గొర్రె శంకరయ్య (రామన్నపేట) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, శంకరయ్య లు మాట్లాడుతూ,జిల్లాలోని సివిల్ సప్లై హమాలీ కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ బోర్డు ఏర్పాటు, కనీస వేతనాల అమలు, సామాజిక భద్రతా పథకాల అమలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.తమ ఎన్నికకు సహకరించిన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్,సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొండపైన వర్తక సంఘంను రద్దు చేసి టెండర్లు వేయాలి



**యాదగిరిగుట్ట జులై 18 (వార్త వేదిక సూర్య) :** యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో కు కొండపైన వర్తక సంఘం పేరుతో ఉన్న పది తాత్కాలిక దుకాణాలకు గత 31.05.2026 కు లీజు కాలపరిమితి ముగిసింది. కానీ వాటిని దేవస్థానం వారు జూన్,జులై నెలలు గాను వాటి యొక్క కాల పరిమితిని పెంచడం జరిగింది. కావున అట్టి రెండు నెలల కాలపరిమితికి వారు దేవస్థానానికి కట్టిన అమౌంట్ సంబందించిన వివరాలు ఇవ్వాలని .మరియు ఈనెల 09.07. 2026 రోజున మరొకసారి ఆ తాత్కాలిక దుకాణలను మూడు సంవత్సరాలు గాను వాటిని షరతులతో కూడిన రెన్యువల్ మరియు వాటిని 100% కిరాయి పెంచుతూ వారికి ఇచ్చినటువంటి ఆర్డర్ కాపీ మరియు వారు ఏదయితే అట్టి దుకాణాలకు అమౌంట్ ముందస్తుగా చెల్లించినట్లయితే వాటి యొక్క రసీదులు కావాలని అడగడం జరిగింది. అదే దుకాణాలను ఓపెన్ టెండర్లను వేసినట్లయితే దేవస్థానానికి సుమారు 20 నుండి 30 కోట్ల ఆదాయం సంవత్సరానికి వస్తుందని తద్వారా దేవస్థానానికి ఆదాయం మరియు నూతన వ్యాపారవేత్తలకు అవకాశాలు వస్తాయని ఇట్టి విషయాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈవో గారికి వినతిపత్రం ఇచ్చి కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బుగ్గా ఆంజనేయులు, దేవపూజ అశోక్, బండి అనిల్, దండబోయిన వీరేష్, కొన్నె సంజీవ, గుండు కుమార్, పలుగుల సురేష్ , ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వాహనదారులకు హెల్మెట్ పంపిణీ



**మోత్కూరు, జూలై 18 (వార్త వేదిక సూర్య):** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ప్రయాణించాలని మోత్కూరు ఇన్స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు అన్నారు. మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన కడమంచి రాజు అనే యువకుడు రహదారులపై ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో 10 హెల్మెట్లు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటేశ్వర్లు హాజరై వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలను రక్షించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన ముందుకు వచ్చిన రాజును ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నర్సింహ్మా , స్థానికులు సూదగాని ఆంజనేయులు, ఎం సతీష్ కుమార్, చెరుకు దశరథ పోలీస్

# సాధన సొసైటీ, శాంతి నిలయాలను సందర్శించిన మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ జి.సబిత

**వలిగొండ, జూలై 18 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ లోని సాధన సొసైటీ, శాంతి నిలయం ను రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి జి.సబితా ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల నిర్వహణ, పరిశుభ్రత, నివాస సౌకర్యాలు, ఆహార ఏర్పాట్లు, వైద్య సేవలు, మౌలిక వసతులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే అక్కడ నివసిస్తున్న వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న సంరక్షణ, సేవల గురించి సంస్థల నిర్వాహకులతో మాట్లాడారు. సంస్థల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, పరిశుభ్రమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులు, నిరాశ్రయులు, వృద్ధుల సంక్షేమం పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



అనంతరం సంస్థల నిర్వాహకులు అందిస్తున్న సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావంతో కొనసాగించాలని ఆకాంక్షించారు.

# జనంపల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రత్యేక అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష**

**రామన్నపేట, జూలై 18( వార్త వేదిక సూర్య ):** మండల పరిధిలోని జనంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, అడ్వకేట్ లు బర్ల డేవిడ్, మామిడి వెంకట్ రెడ్డి, ఎన్.రమేష్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెజిస్ట్రేట్ మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. విద్యా వ్యవస్థ వల్లనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉంటది. విద్యార్థులకి ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులకి పాఠశాలలో గాని, వచ్చి వెళ్ళే దారిలో ఆకతాయిల వల్ల గాని ఏమైనా సమస్య అనిపించిన వెంటనే పాఠశాలలో ఏర్పాటు చేసిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ



దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి వేరే బయటి ఆలోచనలు పెట్టుకోకుండా, పుస్తకాలు చదవడం మీదనే దృష్టి పెట్టాలి, చెడు దారి పట్టించే ఆలోచనలు పక్కకి నెట్టేసి, ఏమి ఆలోచనలు చేసిన మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపధ్యాయులు కె.విజయ మాధవి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మట్టారెడ్డి, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మోత్కూరు, జూలై 18 ( వార్త వేదిక సూర్య):** మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను బి.ఆర్.ఎస్ మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పట్టణ అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్, జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు, మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్, స్థానిక నాయకులు గజ్జి మల్లేశం,మర్రి అనిల్ కుమార్, దాసరి తిరుమలేష్, పురుగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**మోత్కూరు, జూలై 18 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రాజామాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, సర్పంచ్ బండ రమ , ఉప సర్పంచ్ సత్తయ్య ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవెల్లి ప్రవీణ్ కుమార్ స్థానికులు సర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీంలో మోత్కూరు,అడ్డగూడూరు విద్యార్థులు ఎంపిక



**మోత్కూరు,/ అడ్డగూడూరు జూలై 18 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో దళిత విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని ఆయా దరఖాస్తులు చేసుకున్న మోత్కూరు అడ్డగూడూరు మండలాల విద్యార్థి తల్లిదండ్రులను తెలిపారు. ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం లో ఇటీవల డ్రా పద్ధతి ద్వారా విద్యార్థులకు.జిల్లా షెడ్యూల్ కుల సేవా సహకార అభివృద్ధి సూపరిండెంట్ జ్యోతిర్మయి, జూనియర్ అసిస్టెంట్ రూప అడ్మిషన్ పత్రాలను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు తొండ యాదగిరి ఇటికాల సైదులు, శ్రీను,శేఖర్,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 60 || ఆదివారం జులై 19, 2026 ||




# ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థి నాయకుల ఎన్నికలు





**భువనగిరి టౌన్ జూలై 18 వార్త వేదిక సూర్య** ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రెసిడెన్సీ హై స్కూల్ భువనగిరి తాతానగర్ శనివారం పాఠశాలలో విద్యార్థి నాయకుల ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు వివిధ పదవులకు తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల ముందు అభ్యర్థులు తమ మేనిఫెస్టోలను విడుదల చేసి, తోటి విద్యార్థులతో కలిసి ప్రచారం నిర్వహించారూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, ప్రజాస్వామ్య విలువలు, సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఎన్నికల్లో క్రింది పదవులకు పోటీ జరిగింది: స్కూల్ ప్రెసిడెంట్ (బాలురు), స్కూల్ ప్రెసిడెంట్ (బాలికలు), స్కూల్ గవర్నర్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్లు, వైస్ హౌస్ కెప్టెన్లు, డిసిప్లిన్ కెప్టెన్, కల్చరల్ కెప్టెన్, స్పోర్ట్స్ కెప్టెన్, ఎన్విరాన్‌మెంట్ కెప్టెన్ అకాడమిక్ కెప్టెన్,

1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, ఉత్సాహవంతంగా సాగి 98 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. పోలింగ్ ముగిసిన అనంతరం, అన్ని అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. ఎన్నికల మొత్తం ప్రక్రియ సీసీటీవీ నిఘా పర్యవేక్షణలో, పూర్తి పారదర్శకతతో, నిష్పాక్షికంగా నిర్వహించబడింది. ఈ ఎన్నికలలో చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి, అడ్మిన్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది కూడా తమ ఓటు హక్కును వినియోగించి విద్యార్థులను ప్రజాస్వామ్య విలువల వైపు ప్రోత్సహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ, "విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, జట్టుగా పనిచేసే నైపుణ్యం, ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి ఎన్నికలు ఎంతో ఉపయోగపడతాయి. నేటి విద్యార్థులే రేపటి సమాజ నాయకులు. అందుకే పాఠశాల స్థాయి నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థను అనుభవ పూర్వకంగా నేర్పించడం మా లక్ష్యం" అని తెలిపారు. అడ్మిన్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం అభినందనీయం. అభ్యర్థులు కూడా ఆరోగ్యకరమైన పోటీతో తమ ప్రచారాన్ని నిర్వహించడం ఆదర్శప్రాయమైంది. విజేతలతో పాటు పోటీ చేసిన ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను ప్రదర్శించినందుకు అభినందనలు" అని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎన్నికల కమిటీ సభ్యులు మరియు బాధ్యతాయుతంగా పాల్గొన్న విద్యార్థులందరినీ అభినందించింది.

# ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ్ త్రో బాల్ పోటీలు

**- యాదాద్రి భువనగిరి జిల్లా**

**విజేతగా ఆత్మకూరు (ఎం) జట్టు**

**ఆత్మకూరు (ఎం), జూలై 18 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్స్ లో ఈషా ఫౌండేషన్ నిర్వహిస్తున్న గ్రామోత్సవ్ క్రీడోత్సవాలలో భాగంగా శనివారం జరిగిన మహిళా త్రో బాల్ ఫైనల్ పోటీల్లో ఆత్మకూరు (ఎం) మండలంకు చెందిన రాణి రుద్రమదేవి జట్టు ఘన విజయం సాధించింది. కోటమర్తికి చెందిన జట్టుపై గెలుపొంది యాదాద్రి భువనగిరి జిల్లా విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా విజేతగా నిలిచిన రాణి రుద్రమదేవి జట్టు సభ్యులైన రచ్చ పల్లవి, మల్లం శ్రీలత, తవిటి హేమలత, ఆశ మమత, బొడ్డు సరిత, రాచమల్ల హర్షిత, మోలుగురి లక్ష్మీ ప్రహర్షిత, మోలుగురి మయూరి లను పలువురు అభినందించారు.



# చెరువుగట్టు భక్తులకు అన్నదానం

**మోత్కూరు, జూలై 18 ( వార్త వేదిక సూర్య):** మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు దేవస్థాన భక్తులకు కోక బి.ఆర్ ఫౌండేషన్., బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కోక బిక్షం ఆధ్వర్యంలో శనివారం 100 మందికి అన్నదానం నిర్వహించారు. తన జీవితంలో సంపాదించిన కొంత డబ్బులలో కొంత భాగాన్ని ప్రముఖుల జన్మదినోత్సవాలను పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగదీశ్వర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించాలి

**- పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వరంలో మెరిట్ స్కాలర్ షిప్ పంపిణీ.**



**మోత్కూరు, జూలై 18 (వార్త వేదిక సూర్య):** విద్యార్థులు పేదరికం, కారణంతో చదువుకు దూరం కావొద్దని ప్రతిభ ఉంటే ప్రోత్సహించే వారు ఉంటారని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పోచం నారాయణ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రుల అభినందన సభలో ఆరవ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. . ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న కౌన్సిలర్ ప్రమీల రాములు పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు దామోదర్ రాయుడు చక్రధర్ రావు, నారాయణ, మొగుళ్ళపల్లి సోమయ్య,అవిశెట్టి అవిలిమల్లు,వారాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరులను సంర క్షించుకోవాలి

**- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పల్లెర్ల వెంకన్న**



**మోత్కూరు, జూలై 18 ( వార్త వేదిక సూర్య):** ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరుగుతాయని, భవిష్యత్ తరాలకు నీటి వనరులను సంరక్షించు కోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా కోరారు. శనివారం ఒకటవ వార్డులోని ఇంటింటికి క్యాచ్ దిన్ రైన్ నినాదంతో ఇంకుడు గుంతలపై ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వృథాను నివారించడం ప్రతి పౌరుడి బాధ్యతని పేర్కొన్నారు. అందరు నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించుకొని, ప్రతి ఒక్కరూ సంరక్షించాలని, కుటుంబ సభ్యులను కూడా ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రోత్సహించాలన్నారు.. నూతన గృహ నిర్మాణం చేపట్టే ప్రజలు కూడా తప్పనిసరిగా ఇంకుడుగుంత ఏర్పాటు చేయాలని సూచించారు. భూగర్భ జలాల పెంపుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య , వార్డు అధికారి సాయి సుప్రియ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్, మున్సిపల్ సిబ్బంది నర్సింహ్మాచారి, బయ్యాని మోహన్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ యెలగందుల మహేష్ డిమాండ్**



**ఆత్మకూరు (ఎం), జూలై 18 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంకేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో నీట్ పరీక్ష లీకేజీ వల్ల నష్టపోయిన విద్యార్థుల కోసం గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణవేత్త, సామాజిక ఉద్యమకారుడు సోనం వాంగ్ చుక్ డిమాండ్లకు కేంద్రం తలవంచాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ యెలగందుల మహేష్ డిమాండ్ చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, లేదా కేంద్ర మంత్రివర్గం నుండి ఆయనను తప్పించి ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకోవాలని కోరారు. నీట్ పరీక్షను రద్దు చేసి నష్టపోయిన విద్యార్థులందరికీ తక్షణమే న్యాయం చేయాలని, సోనం వాంగ్ చుక్ దీక్ష విరమించేందుకు కేంద్రం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులు, నిరుద్యోగులు కలిసి కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.




# నిధానపల్లిలో భూముల రీ-సర్వే కార్యక్రమం



**రామన్నపేట జూలై 18(వార్తా వేదిక సూర్య)** రామన్నపేట మండలం నిధానపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) లాల్ బహదూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నారాపాక మాధవి యాదయ్య మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భూముల సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించడం, భూ రికార్డులను పారదర్శకంగా రూపొందించడం ఈ రీ-సర్వే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియ పూర్తయితే భూ వివాదాలు తగ్గడంతో పాటు ప్రతి భూ యజమానికి స్పష్టమైన హక్కుల నమోదు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు, భూ యజమానులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు తదితర భూ పత్రాలతో సర్వే బృందానికి సహకరించాలని సూచించారు. సర్వే అనంతరం ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు అవసరమైతే నిర్ణీత గడువులో సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజలకు ఖచ్చితమైన, పారదర్శకమైన భూ రికార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది శోభ, వెంకటేశ్వర్లు, స్వప్న, లక్ష్మీదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా నర్సిరెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి, రామన్నపేట పోలీసు సిబ్బంది, ఉపసర్పంచ్ కొండ అండాలు మల్లయ్య, వార్డు సభ్యులు బాషమల్ల అనిత, సంతోష్,వంగాల పూజిత,ఏకుల మల్లేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రకటనలు నమ్మొద్దు

**మోత్కూరు, జూలై 18 ( వార్త వేదిక సూర్య):** ప్రధానమంత్రి జన్ ధన్ వ్యాపార రుణాల పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ వాట్సాప్, యూట్యూబ్ పేస్ బుక్ ప్రకటనలు ఇవ్వడం వినియోగదారులను మోసం చేయడమేనని తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పోచశీ సోమయ్య అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నుండి నూతన వ్యాపార పథకం ఏర్పాటు చేశారని దానికోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కొంతమంది ఘరానా మోసగాళ్ళు కొద్ది రోజులుగా అన్ని వాట్సప్ గ్రూప్ లో ఆన్ లైన్ లో ప్రాసెసింగ్ ఫీజుల పేరుతో వేల రూపాయలు వసూలు చేయడానికి కుట్ర చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆన్ లైన్ లో ఏటువంటి ఫీజు చెల్లించే అవసరం.లేదని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సోమయ్య తెలిపారు వినియోగదారులు ఫేస్ బుక్ , వాట్సాప్ లో అతి తక్కువ వడ్డీకి ఎక్కువ మొత్తంలో రుణాలు ఇస్తామని నమ్మించే ప్రకటనలను పట్టించుకోవద్దన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి అధిరోహించవచ్చు

**- డీఈవో బిక్షపతి**

**మోత్కూరు, జూలై 18 ( వార్త వేదిక సూర్య):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి అధిరోహించవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 బిబి2027 విద్యార్థులకు స్వాగతం, తల్లిదండ్రులకు ఆ పాఠశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో అభినందన నిర్వహించారు. ఈ సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు సలహాలు సూచనలు ఉపాధ్యాయులకు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సరైన విద్య అందించకపోతే ప్రభుత్వ పాఠశాలకు ముందుకు సాగవనన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు దొరకాలంటే కష్టంగా ఉండేదని, ఆ క్రమంలో రాజకీయ నాయకులతో పైరవీలు చేసుకునే పరిస్థితి ఉండేదని, నేడు అదే ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడి బాట నిర్వహించి బలోపేతానికి కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బడి తెరిచే మొదటి రోజు నుండే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫామ్,మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులందరూ రాజకీయంగా,ఉద్యోగులు , వ్యాపారవేత్తలుగా,విదేశాలలో కూడా స్థిరపడ్డారన్నారు. ఈ ఏడాది ఈ పాఠశాలలో 150 మంది అడ్మిషన్ చేర్పించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ఈ పాఠశాలలో మరింత బలోపతం చేయుటకు విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలకు అవసరమైన తన సహకారాన్ని సంపూర్ణంగా అందిస్తానని డీఈవో భరోసా ఇచ్చారు. ఈ అభినందసభకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ లింగా రెడ్డి, ఎంఈఓ టి సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దబ్బేటి శైలజ, 2వార్డు కౌన్సిలర్ కురిమిళ్ల ప్రమీల, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య పూర్వ విద్యార్థులు పోచం నారాయణ, కొనతం దామోదర్ రాయుడు, వడ్డేపల్లి లక్ష్మీ నర్సయ్య ,చక్రధర్ రావు, అవిశెట్టి అవిలిమల్లు, మొగుళ్లపల్లి సోమయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య, వెంకటాచారి, రాంప్రసాద్, బత్తిని రామకృష్ణ, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# నీటి సంపును శుద్ధి చేసిన మున్సిపల్ అధికారులు




**మోత్కూరు, జూలై 18 ( వార్త వేదిక సూర్య):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అశుభ్రంగా ఉన్న నీటి సంపును ఇటీవల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సంపు లో కలుషిత ఉండటం వల్ల తక్షణమే ఆ నీటిని తొలగించి, ఆసుపత్రిలో ఉన్న వాటర్ ట్యాంకు ను వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు, శనివారం కమిషనర్ గోలుకొండ నర్సయ్య తన సిబ్బందితో ఈ సంపులో ఉన్న నీటిని పూర్తిగా తొలగించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాల ప్రాంతాలలో చెత్త చెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు చేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి. డాక్టర్ నిరోషా,మున్సిపల్ సిబ్బంది నాగరాజు నర్సింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**